


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




Voice of the leader

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరుగుతున్నాయి. కానీ ఎవరివల్లా కావడం లేదు. ఎందుకంటే నిప్పులా బతికా... తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ రోజు ఈ బెదిరింపులు... అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


జగన్‌రెడ్డికి ఈఆర్‌సీ దాసోహం: ధూళిపాళ్ల 5

జగన్ పాలనలో అత్యాచారాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం: పంచుమర్తి 6

కృష్ణా జలాలపై జగన్ ఎందుకు నోరు విప్పటం లేదు? : రామ్ గోపాల్ రెడ్డి 6

యూరీరెడ్డి పేర్ల కథలన్నీ సజ్జల, జగన్మోహన్‌రెడ్డి స్క్రిప్ట్‌లో భాగమే: బీదా రవిచంద్ర 7


# అక్రమ కేసులతో చంద్రబాబును వేధిస్తున్నారు

## టీడీపీ అధినేత అరెస్ట్ వెనకున్న రాజకీయ కుట్రల్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్న అచ్చెన్నాయుడు

- ఆధారాల్లేని కేసుల్లో జైలుకు పంపిన వైనాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించాం
- చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం ఏఏ అంశాలపై తప్పుడు కేసులు పెట్టిందో, వాటికి సంబంధించిన పూర్తి వాస్తవాలను గవర్నర్ ముందు ఉంచాం
- స్కిల్ ప్రాజెక్ట్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్‌పై ప్రభుత్వం చేస్తున్న నిరాధార ఆరోపణలు.. వాటిని తిప్పికొడుతూ టీడీపీ ఇప్పటికే ప్రజల ముందు ఉంచిన వాస్తవాలను గవర్నర్‌కు అందించాం

2



# ఇదెక్కడి న్యాయం?

## పార్టీ నేతల నిర్బంధంపై నారా భువనేశ్వరి ఆవేదన



రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల నిర్బంధం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి వర్థంతి కార్యక్రమాలకు కూడా వెళ్లనీయ కుండా ఒక మాజీ మంత్రిని అడ్డుకోవడం దేశంలో మరెక్కడైనా ఉంటుందా? ఇదేమి చట్టం...ఇదెక్కడి న్యాయం? కొల్లు రవీంద్ర పట్ల ప్రభుత్వం అనుసరించిన వైఖరి నన్ను ఎంతో బాధించింది. వ్యవస్థల నిర్వీర్యం అని చంద్రబాబు ఎందుకు ఆందోళన వ్యక్తం చేసేవారో ఈ ఘటన చూస్తే అర్థం అవుతుంది. కుటుంబ వ్యవహారాలను, వ్యక్తిగత హక్కులను, సంప్రదాయాలను రాజకీయాలతో ముడి పెట్టవద్దని ఉన్నతాధికారులను భువనేశ్వరి కోరారు. ఈ మేరకు రవీంద్రపై రెండో రోజూ జులుం అంటూ పత్రికల్లో వచ్చిన వార్త క్లిప్పింగ్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# 21న టీడీపీ విస్తృతస్థాయి సమావేశం!

- పార్టీ కార్యక్రమాలపై సమీక్షించి, భవిష్యత్ నిర్ణయాలు తీసుకునే అవకాశం 2



ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై

# విచారణ నవంబర్ 7కు వాయిదా

అప్పటి వరకు ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్‌పై స్టే

3

# సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు చుక్కెదురు

ఆదిరెడ్డి అప్పారావు, వాసు బెయిల్ రద్దుకు నో

# జగన్ రాక్షస క్రీడకు ముగింపు పలకాలి



- చంద్రబాబు హెల్త్ బులిటెన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకివ్వరు?
- లాయర్ల ములాఖత్‌లను ఎందుకు తగ్గించారు?
- దళితులను చంపిన వారికి మాత్రం ఇష్టానుసారంగా ములాఖత్‌లా.?
- భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపే హక్కు మాకు లేదా?
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రులు కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర

2

ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై

## విచారణ నవంబర్ 7కు వాయిదా

### అప్పటి వరకు ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్‌పై స్టే



అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) అలైన్‌మెంటు మార్పు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణను నవంబర్ 7కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. బుధవారం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వులో ఉందని చంద్రబాబు తరపు న్యాయవాదులు చెప్పారు. తమకు అనుకూలంగా వస్తే ఈ కేసులో కూడా వర్తిస్తుందని న్యాయవాదులు చెప్పారు. విచారణ నవంబర్‌కు వాయిదా వేయాలని న్యాయవాదులు కోరారు. అప్పటివరకు విజయవాడ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్‌పై గతంలో ఇచ్చిన స్టే ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. దీంతో కేసు విచారణను హైకోర్టు నవంబర్ 7కు వాయిదా వేసింది. ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లపై అప్పటివరకు స్టే కొనసాగుతుందని పేర్కొంది.

## సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు చుక్కెదురు

### ఆదిరెడ్డి అప్పారావు, వాసు బెయిల్ రద్దుకు నో

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురయింది. టీడీపీ నేత ఆదిరెడ్డి అప్పారావు,ఆయన తనయుడు వాసుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అప్పారావుకు హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సమర్థిస్తున్నామని చెప్పింది. జగత్‌జనని చిట్ ఫండ్ కంపెనీలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో అప్పారావు, ఆయన కుమారుడు ఆదిరెడ్డి వాసులను సీఐడీ అరెస్ట్‌చేసింది. ఆ తర్వాత ఇద్దరికీ ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీఐడీ సవాల్ చేసింది.

సీఐడీ పిటిషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు విచారించింది. సీఐడీ తరపున న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించగా... ఆదిరెడ్డి అప్పారావు తరపున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. లూథ్రా వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు... హైకోర్టు బెయిల్‌ను సమర్థించింది. చంద్రబాబు కేసులను కూడా లూథ్రా వాదిస్తున్న సంగతి తెలిసిందే.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి: చింతా మోహన్

హైదరాబాద్:స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆధారాలు లేకుండా అనుమానాలతోనే చంద్రబాబుపై కేసులు పెట్టారని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ అన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో వైకాపా ప్రభుత్వం, జగన్ చేస్తున్న పనులను ఖండిస్తున్నానన్నారు. చంద్రబాబు తనకు చాలా సంవత్సరాలుగా తెలుసునన్నారు. చంద్రబాబు అవినీతికి పాల్పడే వ్యక్తి కాదన్నారు. భాజపా, వైకాపా కుట్ర వల్లే చంద్రబాబు జైలుకు వెళ్లారు. తెలంగాణతో పోలిస్తే ఏపీలో కక్షపూరిత రాజకీయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నాయకులకు ఎంత గౌరవం ఇస్తే... మనకూ అంత గౌరవం పెరుగుతుందన్నారు. గతంలో జగన్‌ను నమ్మిన ఎస్సీలు... ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు అని చింతా మోహన్ అన్నారు.



**మార్గదర్శిపై చర్యలను ఖండిస్తున్నాం**

మార్గదర్శిపైనా, రామోజీరావుపైనా సీఐడీ చేస్తున్న ఆరోపణలను చింతా మోహన్ ఖండించారు. 40 ఏళ్లుగా రామోజీరావు నాకు బాగా తెలుసు. రామోజీ సంస్థలపై జగన్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలు సరికాదు. కావాలనే రామోజీరావుపై ఆరోపణలు చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం ఏకపక్షంగా చేస్తున్న చర్యలను ఖండిస్తున్నానన్నారు.

**తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుంది**

తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇవాళ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారని.. తెలంగాణలో 70 సీట్లకు తక్కువ కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు.

**విదేశాంగ విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉంది**

మన విదేశాంగ విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని చింతా మోహన్ అన్నారు. గాజాలో ఆస్పత్రిపై బాంబు వేయడం దారుణ అంశం. భారత్ శాంతిని మాత్రమే కోరుతుంది. యుద్ధాన్ని కాదు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ వైపు మాట్లాడటాన్ని ఖండిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితులు మూడో ప్రపంచ యుద్ధానికి సూచికలుగా ఉన్నాయి. భారత విదేశాంగ విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని చింతా మోహన్ పేర్కొన్నారు.

## చంద్రబాబుని జగన్, సజ్జల ఇబ్బందులకు గురిచేస్తున్నారు

రాజమహేంద్రవరం:రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న చంద్రబాబును సీఎం జగన్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పర్యవేక్షిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. బుధవారం ఆయన రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యరీత్యా చంద్రబాబుని ఆసుపత్రిలోచేర్చి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ముఖ్యమంత్రి కక్ష సాధింపు ధోరణి విడనాడాలన్నారు. చంద్రబాబుని జైలులో పెట్టిన తర్వాత ప్రజా సమస్యలపై ఎవరూ మాట్లాడటం లేదని, రాష్ట్ర సంపదను జగన్ దోచుకుంటున్నారని ఆరోపించారు. రాజోలు తీరప్రాంతం అంతా అసైన్డ్ భూములేనని, గతనెలలో సజ్జల వచ్చి అంతర్వేది ప్రాంతాన్ని పరిశీలించారని, ఒక సూట్ కేసు కంపెనీ భూములు కావాలని దరఖాస్తు చేసుకుందని హర్షకుమార్ అన్నారు. ఓఎన్జీసీకి చెందిన రెండు బావులను అభివృద్ధి చేసేందుకు 24.8 చదరపు కిలో మీటర్లలో ఆరు వేల ఎకరాలు కావాలని దరఖాస్తు చేసిందన్నారు.దీంతో కేశనపల్లిలో సొసైటీ భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరించారని, ఆరు వేల ఎకరాలు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు.జగన్,సజ్జలకు చెందిన సూట్ కేసు కంపెనీకు భూములు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని, అన్ని సొసైటీలు కూడా భూములు ఇవ్వటానికి నిరాకరి స్తున్నాయన్నారు. రెండు ఎకరాల విస్తర్ణంలో ఉన్న బోరు బావుల కోసం ఆరు వేల ఎకరాలు భూములు బలవంతంగా లాక్కోవటం దుర్మార్గమని హర్షకుమార్ అన్నారు.



## సీఐడీ పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టు నిర్ణయం 20కి వాయిదా

విజయవాడ: ఫైబర్‌నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్‌పై ఈ నెల 20న వెల్లడిస్తామని ఏసీబీ కోర్టు తెలిపింది. చంద్రబాబును బుధవారం ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉండటంతో సీఐడీ మెమో దాఖలు చేసింది.

సుప్రీం కోర్టులో ఫైబర్ నెట్ కేసులో చంద్ర బాబు దాఖలుచేసిన ముంద స్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈనెల 20వ తేదీ (శుక్రవారం)న చేపడతామని, ఈ లోపు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీ తరపు న్యాయవాదులకు సుప్రీంకోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో సీఐడీ మెమో దాఖలు చేయటంతో ఫైబర్ నెట్ పీటీ వారెంట్ పై నిర్ణయాన్ని ఏసీబీ కోర్టు కూడా 20కి వాయిదా వేసింది.

## కర్ఫ్యూ రహిత నగరం



మత కల్లోలాలతో
కర్ఫ్యూ నగరంగా ఉన్న
హైదరాబాద్‌ను
కర్ఫ్యూ రహిత నగరంగా
చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## మాజీమంత్రి కొల్లురవీంద్ర సతీమణి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

అమరావతి: మాజీ మంత్రి కొల్లు రవీంద్ర భార్య నీలిమ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పోలీసులు కొన్ని గంటల పాటు కొల్లును అక్రమంగా నిర్బంధించారని పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. అయితే కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేసినట్టు కోర్టుకు పోలీసులు తెలిపారు. 151 సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేస్తే రవీంద్ర నిరాకరించారని కోర్టుకు పోలీసులు చెప్పారు. 151 నోటీసు పెద్ద నేరానికి పాల్పడితేనే ఇస్తారు కదా అని న్యాయస్థానం ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని పోలీసులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను దసరా సెలవల తర్వాతకు హైకోర్టు వాయిదా వేసింది.

## మార్గదర్శి క్వాష్ పిటిషన్‌పై విచారణ డిసెంబరు 8కి వాయిదా

అమరావతి: మార్గదర్శి క్వాష్ పిటిషన్‌పై విచారణను ఏపీ హైకోర్టు 8 వారాలకు వాయిదా మేసింది. యూరిరెడ్డి ఫిర్యాదుపై సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హైకోర్టులో మార్గదర్శి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... యూరిరెడ్డి ఫిర్యాదుపై సీఐడీ దర్యాప్తును 8 వారాలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని ప్రతివాదులు యూరిరెడ్డి, సీఐడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 8వ తేదీకి వాయిదా వేసింది.






చైతన్యరథం

# నారా భువనేశ్వరికి పలు వర్గాల ప్రజల సంఘీభావం

రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ పలు ప్రాంతాల ప్రజలు నారా భువనేశ్వరికి తమ సంఘీభావం తెలియజేశారు. రంపచోడవరం, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు నుంచి వచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలు రాజమహేంద్రంలో విద్యానగర్ లోని క్యాంప్ సైట్ లో భువనేశ్వరిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన పలువురు టీడీపీ కార్యకర్తలు కూడా భువనేశ్వరిని కలిశారు













# ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ రద్దుతో విద్యార్థులకి తీరని ద్రోహం

**వెంటనే నిర్వహించాలంటూ రాష్ట్ర ఉన్నత విద్యా కార్యాలయం వద్ద టీఎన్ఎస్ఎఫ్ నిరసన**

అమరావతి: రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహణపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసిస్తూ జోన్-3 పరిధిలోని పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బుధవారం మంగళగిరిలోని ఉన్నత విద్యా చైర్మన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎంసెట్ -3వ విడత కౌన్సిలింగ్‌ను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా చైర్మన్ హేమచంద్ర రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది అర్ధాంతరంగా రెండు కౌన్సెలింగ్‌లకే పరిమితం చేయడం బాధాకరమన్నారు. ఈ విషయంపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ కూడా రాశారని గుర్తు చేశారు. పద్ధతిగా జరగాల్సిన 3వ విడత కౌన్సెలింగ్ రద్దుచేసి విద్యార్థులకి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. మీకు ఇద్దరు పిల్లలున్నారు. రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ మేనమామనంటావు. కనీసం తండ్రి మనసుతో ఆలోచించినా మంచి బ్రాంచిలో ఇంజనీరింగ్ చేయాలనే కలలు కల్లలైన పిల్లలు చేతులు కోసుకుంటూ, రక్తాలతో రాస్తున్న లేఖలు చూసైనా మనసు కరగదా.. అని సీఎంను ప్రశ్నించారు. తొలి విడతల్లో దూరప్రాంత కాలేజీలో సీట్లు వచ్చిన విద్యార్థులు 3వ విడత కౌన్సెలింగ్ కోసం నిరీక్షిస్తుంటే..స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించడం వారికి తీరని అన్యాయం చేయడమే అని వ్యాఖ్యనించారు. కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకి హామీ ఇచ్చి మంత్రి బొత్స సత్యనారాయణ మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రతీ ఏటా మూడు విడతల కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయడం వెనుక అంతర్యం ఏంటో వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక్కర్లేదని, కౌన్సెలింగ్ సీట్లయితే చెల్లించాల్సి వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా 3వ విడత కౌన్సెలింగ్ రద్దు చేయడం అన్యాయమన్నారు. స్పాట్ అడ్మిషన్లు, కన్వీనర్ కోటాలో సీఎస్ఈ సీట్లన్నీ అమ్ముకునేందుకు విద్యార్థుల జీవితాలతో సర్కారు ఆడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3వ విడత కౌన్సెలింగ్ కోసం ఎదురుచూస్తున్న 13 వేలమంది విద్యార్థులు ప్రభుత్వానికి, విద్యామంత్రికి, ఉన్నత విద్యామండలి అధికారులకి చేసుకున్న వినతులు కనీసం పరిగణనలోకి ఎందుకు తీసుకోవడంలేదో అర్థం కావడం లేదన్నారు. అక్రమ కేసులో మమ్మల్ని అరెస్టు చేసేందుకు పెట్టిన శ్రద్ధలో ఒకటో వంతు రాష్ట్ర సమస్యలపై పెట్టి ఉంటే వ్యవస్థలు ఇంత అస్తవ్యస్తంగా తయారయ్యేవి కావన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇప్పటికైనా స్పందించి, వెంటనే ఎంసెట్ 3వ కౌన్సెలింగ్ తేదీలు ప్రకటించి, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో జోన్ -3 కి సంబంధించిన టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఎం.వంశీ కృష్ణ, కే. హనుమంత రావు, శరత్ బాబు, వినోద్ కుమార్, చరణ్ యాదవ్, జీవన్ కుమార్, విజయ్ కుమార్, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# జగన్‌రెడ్డికి ఈఆర్‌సీ దాసోహం

## అడ్డూ, అదుపూలేని విద్యుత్ భారాలతో ప్రజల్ని బలిచేస్తోందని ధూళిపాళ్ల ఆగ్రహం

- ప్రజల పక్షాన నిలవాల్సిన ఈఆర్‌సీ.. అడ్డగోలుగా కరెంటు చార్జీలు పెంచేందుకు అనుమతిస్తోంది
- నాలుగున్నరేళ్లలో ప్రజలపై రూ.58 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం
- ఈఆర్‌సీ మెడపై కత్తిపెట్టి మరీ జగన్ సర్కార్ దోపిడీ
- ప్రభుత్వానికి తలొగ్గి, ఈఆర్‌సీ పవర్ హాలిడేలు ప్రకటించడం ఏమిటి?
- సెకీ ద్వారా యూనిట్ విద్యుత్‌ను గుజరాత్ రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎందుకు కొంటోంది?

అమరావతి: జగన్మోహన్‌రెడ్డి నెలానెలా పెంచుతున్న విద్యుత్ ఛార్జీలతో సామాన్యులు కరెంటు స్విచ్‌లపై చెయ్యి పెట్టడానికే జంకుతున్నారని, ఈఆర్‌సీ (ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్)ని వైసీపీ ప్రభుత్వంతన చెప్పు చేతుల్లో పెట్టుకున్నందునే, విద్యుత్ ఛార్జీల పెంపుపై సదరు విభాగం స్పందించలేని స్థితిలో ఉందని టీడీపీ సీనియర్ నేత,మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ దోపిడీకి అడ్డుకట్ట వేయలేని నిస్సహాయ స్థితిలో ఈఆర్‌సీ ఉండటం బాధాకరమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈఆర్‌సీ మెడపై కత్తిపెట్టి మరీ జగన్ సర్కార్ తన ఆటలు సాగిస్తోందన్నారు. కమీషన్ల కోసం అధికధరకు బయట నుంచి విద్యుత్ కొంటూ ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను గాలికొదిలేస్తే అవి ఎలా మనుగడ సాగిస్తాయనా ప్రశ్నించారు.

ఈఆర్‌సీని అడ్డుపెట్టుకొనే జగన్ సర్కార్ విద్యుత్ బిల్లులు మోత మోగిస్తోంది.ఈ ప్రభుత్వంలోనే ఈఆర్‌సీ విచిత్రమైన నిర్ణయాలు తీసుకుంటోంది. పవర్ హాలిడేలు ఆమోదించే పరిస్థితికి ఈఆర్‌సీ ఎందుకొచ్చింది? ఈఆర్‌సీ మెడపై కత్తిపెట్టి జగన్ సర్కార్ తన ఆటలు సాగిస్తోంది. కేంద్రప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి తక్కువ ధరకు లభిస్తున్నా విద్యుత్ కొనకుండా జగన్ ప్రభుత్వం, బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఎందుకు కొంటోంది? ఇదివరకు ఇండస్ట్రీస్ లో క్యాప్టివ్ జనరేషన్ ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చాక స్థానిక పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు పెడితేనే క్యాప్టివ్ జనరేషన్ కు అనుమతిస్తామని మెలికపెట్టింది. ఇలాంటి తలతిక్క నిర్ణయాలతో ప్రజలపై భారంవేస్తూ, జగన్మోహన్‌రెడ్డి మాత్రం విలాసాల్లో మునిగి తేలుతున్నాడు. టీడీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క పరిశ్రమ యాజమాన్యం కూడా న్యాయస్థానాలకు వెళ్లలేదు. రాష్ట్రం నుంచి సుజలాన్ సంస్థ ఎందుకు పోయింది.. నెల్లూరు సమీపంలోని గమేశా సంస్థ ఎందుకు మూతపడింది? వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల కాదా? గతంలో ఏపీ విండ్, సోలార్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ నేడు ఎక్కడా విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమల కార్యకలాపాలు సాగడంలేదు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఏకంగా జగన్ సర్కార్‌పై కేంద్రప్రభుత్వానికే ఫిర్యాదు చేశాయి. జగన్మోహన్‌రెడ్డి విధానాలు, బెదిరింపుల వల్లే పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడటం లేదు. ప్రభుత్వ రంగంలోని జెన్ కో, వీటీపీఎస్ లాంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థల సామర్థ్యం పెంచే పనిచేయకుండా, కమీషన్ల కోసం బయటినుంచి విద్యుత్ కొంటే ఆ సంస్థలు ఎలా నిలబడతాయని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

### జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో విద్యుత్ రంగాన్నే నామరూపాలు లేకుండా చేశాడు

2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9 వేల మెగావాట్లు అయితే, 2019నాటికి దాన్ని ఆయన 19వేల మెగావాట్లకు పెంచారు. ఐదేళ్లలో ప్రజలపై పైసా విద్యుత్ ఛార్జీల భారం వేయకుండా, అటు గృహావసరాలకు, ఇటు రైతులకు కోతలనేవి లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించారు. రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ఉత్పత్తి పెంచారు తప్ప, జగన్‌రెడ్డిలాగా బయటనుంచి అధిక ధరకు కొని ఆ భారాన్ని ప్రజలపై వేయాలని చంద్రబాబు ఒక్కసారికూడా ఆలోచన చేయలేదు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ నాలుగున్నరేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఇంధన ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు అంటూ మొత్తంగా రూ.20 వేలకోట్ల భారం వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. జగన్‌రెడ్డి నిర్వాకంతో రాష్ట్రంలో ఏ సామాన్యుడి ఇంటి విద్యుత్ బిల్లు పరిశీలించినా 2019కి ముందు, ఇప్పటికీ 50శాతం ఛార్జీలు పెరిగినట్టు అర్థమవుతుంది. ఏ విద్యుత్ బిల్లు చూసినా దానిలో ట్రూ అప్ ఛార్జీలు, 2021 ఫ్యూయల్ ఛార్జీలు, 2023 ఫ్యూయల్ సర్ ఛార్జీ డ్యూటీ సుంకం కనిపిస్తుంది. వీటికి తోడు కిలోవాట్ వినియోగం పెరిగిందంటూ వేస్తున్న ఫిక్స్‌డ్ ఛార్జీలు అదనం. ఈ విధంగా ఛార్జీలపేరుతో, అప్పుల భారంతో జగన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్ రంగాన్నే నామరూపాలు లేకుండా చేశాడని ధూళిపాళ్ల దుయ్యబట్టారు.

### జగన్‌రెడ్డి నిర్వాకాలతో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు కుదేలు

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వందలాది పరిశ్రమలు మూతపడ్డాయి. గుంటూరు జిల్లాలో పత్తి ఆధారిత పరిశ్రమలు హాలిడేలు ప్రకటిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కుదేలవడంతో నిరుద్యోగ శాతం పెరిగింది. పరిశ్రమలకు 6 పైసలుగా ఉండే ఎలక్ట్రిసిటీ డ్యూటీని జగన్ రూపాయికి పెంచాడు. ట్రూఅప్ ఛార్జీని యూనిట్‌కు 22 పైసలు చేశాడు. ఇంధన సవరణ ఛార్జీల కింద యూనిట్‌కు సెప్టెంబర్ 2020-21కి సంబంధించి రూ.63 పైసలు అదనంగా పడుతోంది. ఆగస్ట్ 2023కి సంబంధించి 43పైసలు పడుతోంది. మొత్తంగా ఒక్కో యూనిట్‌పై రూ.2.43 పైసల భారం పరిశ్రమలపై పడింది. యూనిట్ పై రూ.2.43పైసలు పెరగడంతో, కాస్త పెద్దపరిశ్రమలపై నెలకు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల వరకు భారం పడుతోంది. ఆ లెక్కన సంవత్సరానికి ఒక్కో పరిశ్రమపై రూ.3 కోట్లకు పైగా భారం పడితే పరిశ్రమలు ఎలా నడుస్తాయో ప్రభుత్వం చెప్పాలి. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, కరెంట్ కోతలతో పారిశ్రామిక రంగంతో పాటు వ్యవసాయరంగం కూడా కుదేలవుతోంది. పంటలు కాపాడుకోలేక దిక్కుతోచని స్థితిలో రైతులు సబ్‌స్టేషన్లు ముట్టడిస్తున్నారు. విద్యుత్ కోతలతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల కింద సాగవుతున్న పంటలు కూడా ఎండిపోతున్నాయని ధూళిపాళ్ల ఆవేదన వ్యక్తం చేశారు.



### రాజస్తాన్ లోని అదానీ సంస్థ నుంచి అధికధరకు విద్యుత్ కొనాల్సిన అవసరం ఏమిటి?

రైతులకు 7 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుందని గ్రహించిన వైసీపీ ప్రభుత్వం, ఆ విద్యుత్ అవసరాలకోసం సెకీతో ఒప్పందం చేసుకొని, కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లను దొడ్డిదారిన అదానీ సంస్థకు కట్టబెట్టింది. ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంతో రాష్ట్రంపై రూ.20వేల కోట్ల భారం పడుతుందని ప్రతిపక్షాలు, విద్యుత్ రంగ నిపుణులు చెప్పినా జగన్ సర్కార్ ఖాతరు చేయలేదు. రాజస్థాన్‌లో ఉన్న అదానీ సంస్థ నుంచి ఎక్కువ ధరకు విద్యుత్‌కొనే బదులు, రాష్ట్రంలోని సంస్థల ఉత్పత్తి సామర్థ్యం పెంచితే, తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందని చెప్పినా వినలేదు. గుజరాత్ రాష్ట్రం సెకీ ద్వారా యూనిట్ విద్యుత్‌ను రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ ప్రభుత్వం రూ.2.49 పైసలకు కొనాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది?కేవలం జగన్‌రెడ్డి తన కమీషన్ల కోసమే ఇలా అధిక ధరకు బయటి నుంచి విద్యుత్ కొంటున్నాడు. రైతులకు అందించే విద్యుత్ ముసుగులో కూడా ఈ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోంది. కేవలం రూ.లక్ష మూలధనంతో ఏర్పాటైన ఇండోసోల్ కంపెనీకి ఏపీ ప్రభుత్వం అప్పనంగా రూ.76వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులు కట్టబెట్టింది. వడ్డించేవాడు మనవాడైతే చాలు పంక్తిలో చివరన ఉన్నా మనకు అందాల్సిన పదార్థాలు అందుతాయన్నట్టుగా, ఇండోసోల్ కంపెనీ మనదైతే చాలు.. సామర్థ్యం, అనుభవం, పెట్టుబడితో పనిలేదని ప్రభుత్వం నిరూపించింది. ఇండోసోల్‌కు అంత భారీ మొత్తంలో కాంట్రాక్ట్ లు కట్టబెట్టడం కూడా జగన్ రెడ్డి దోపిడీలో భాగమేనని ధూళిపాళ్ల ఆరోపించారు.

### ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ రూ.1,35,000లకు కొనడం కమీషన్ల కోసం కాదా?

దేశంలో 29 రాష్ట్రాలుంటే, దాదాపు 20 రాష్ట్రాలు రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని తేల్చిచెప్పాయి. తెలంగాణ సర్కార్ కూడా కేంద్రప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించింది. కానీ జగన్ సర్కార్ అప్పులు, కమీషన్ల కోసం వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి సిద్ధమైంది. మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టినా ఎలాంటి ఉపయోగం లేదని, శ్రీకాకుళంలో ప్రభుత్వం అమలుచేసిన పైలట్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన వారు చెప్పినా, మీటర్ల బిగింపుపై జగన్ సర్కార్ వెనక్కి తగ్గలేదు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరతో పోలిస్తే, ఒక్కో స్మార్ట్ మీటర్ కు ఏపీ ప్రభుత్వం రైతుల నుంచి వసూలు చేస్తున్న ధర మూడు రెట్లు ఎక్కువగా ఉంది. అదే విధంగా ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ ధర రూ.75 వేలు అయితే, దాన్ని తన బినామీ సంస్థ అయిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ నుంచి జగన్‌రెడ్డి తన ప్రభుత్వం ద్వారా రూ.1,35,000లకు కొనుగోలు చేయించాడు. ఆ విధంగా రూ.3 వేల కోట్ల భారం ఏపీ విద్యుత్ రంగంపై పడింది. ఇలా ప్రతి దానిలో తన దోపిడీ, కమీషన్ల కోసం జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో ప్రజలపై వివిధ రూపాల్లో రూ.58 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. దానివల్లే నేడు సామాన్యులు విద్యుత్ బోర్డుని పట్టుకోవడానికి కూడా భయపడే పరిస్థితి వచ్చిందని ధూళిపాళ్ల విమర్శించారు.

### జగన్ సర్కార్ నాలుగున్నరేళ్లలో కేవలం 81 కిలోవాట్లే పెంచగలిగింది

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ మూతపడింది. వీటీపీఎస్ ప్రాజెక్ట్ కేవలం 40శాతం ఉత్పత్తికే పరిమితమైంది. వేలకోట్ల విలువైన కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ను ఏపీ సర్కార్ అదానీకి కట్టబెట్టే ప్రయత్నం చేసి, చివరకు సదరు సంస్థ ఉద్యోగుల తిరుగుబాటుతో వెనకడుగు వేసింది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి ఎక్కువ వ్యయం అవుతుందనే ప్రభుత్వ వాదన పూర్తిగా అవాస్తవం. రాష్ట్రం ఏర్పాటు నుంచి ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లను నిరుపయోగంగా మార్చిన జగన్ సర్కార్, కేవలం కమీషన్ల కోసమే బయట మార్కెట్లో అధిక ధరకు విద్యుత్ కొంటూ విద్యుత్ రంగ పతనానికి నాంది పలికింది. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 1051.6 కిలోల వాట్ల విద్యుత్ అందుబాటులో ఉంటే, 2019 నాటికి దాన్ని 1289.4 కిలోవాట్లకు పెంచింది. అదే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఈ నాలుగున్నరేళ్లలో 1289.4 కిలోవాట్ల సామర్థ్యాన్ని కేవలం 1370కిలోవాట్లకు మాత్రమే పెంచగలిగాడు. టీడీపీ ప్రభుత్వం 280 కిలోవాట్ల సామర్థ్యం పెంచితే, జగన్ రెడ్డి చచ్చీచెడి కేవలం 81కిలోవాట్ల సామర్థ్యం మాత్రమే పెంచగలిగాడు. ముఖ్యమంత్రికి విద్యుత్ రంగంపై అవగాహన లేకపోవడం.. ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై శ్రద్ధపెట్టక పోవడమే ఇందుకు కారణం. జగన్ రెడ్డి విద్యుత్ రంగంలో అద్భుతాలు చేస్తే అక్టోబర్ నెలలో విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారు? రాష్ట్రప్రగతికి విద్యుత్ రంగం చాలా కీలకమైంది. జగన్ రెడ్డి, ఆయన బినామీ కంపెనీలు తప్ప, ఇతర పరిశ్రమలు, సంస్థలు ఏపీ రాష్ట్రంలో ఉండకూడదనేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వం రాయితీలు కూడా వాళ్ల పార్టీ వారి కంపెనీలకే ఇస్తుంది. 40 నుంచి 50 ఏళ్లుగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న జెన్ కో లాంటి సంస్థల్ని మూసేసి, ప్రభుత్వ ఏజెన్సీ అయిన ఎన్.టీ.పీ.సీ నుంచి తక్కువకు లభించే విద్యుత్ కొనకుండా బయట మార్కెట్లో అధికధరకు ఎందుకు కొంటుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నరేంద్ర డిమాండ్ చేశారు.

# కృష్ణా జలాల పంపిణీ వివాదం

## నవంబర్ 15లోపు అభిప్రాయం చెప్పాలని ఏపీకి ట్రైబ్యునల్ ఆదేశం



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించిన విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఈనెల 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణా నదీ జలాల పంపకాలపై విచారణ అధికారాలను కేంద్రం నోటీపై చేసింది. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని... అందుకు అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను కోరింది. అయితే, ఏపీ అభ్యర్థనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. నీటి పంపకాలపై వెంటనే విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్‌ను తెలంగాణ కోరింది. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ట్రిబ్యునల్ వాయిదా వేసింది. నవంబర్ 15వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌పై అభిప్రాయం చెప్పాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. నవంబర్ 22, 28వ తేదీల్లో ట్రిబ్యునల్ విచారణను చేపట్టనుంది.

చైతన్యరథం

# జగన్ పాలనలో అత్యాచారాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం: పంచుమర్తి

- దేశంలో మహిళలపై జరిగే నేరాల్లో మూడోవంతు రాష్ట్రంలోనే
- మహిళల సంక్షేమం, భద్రతను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి
- శాంతి, భద్రతలు గాలికొదిలేసి రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా జగన్ పాలన

అమరావతి: మహిళా సంక్షేమం, భద్రతను గాలికొదిలేసి సమీక్షలతో కాలక్షేపం చేయడం వల్ల ఒనగూరే ప్రయోజనమేమిటో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే తెలియాలని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. గతంలో చంద్రబాబు మహిళల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా జగన్‌రెడ్డి వాటిని గాలికొదిలేశాడని దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అనురాధ మాట్లాడుతూ నా అక్కచెల్లెమ్మలు, నా ఆడబిడ్డలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పే తియ్యటిమాటలకు వాస్తవానికి ఎంత తేడా ఉందో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాలే సాక్ష్యమన్నారు. వైసీపీ పాలనలో మహిళలపై లక్షా 22వేలకు పైగా జరిగిన నేరాలపై సమాధానం చెప్పేదమ్ము జగన్‌రెడ్డికి ఉందా? నాలుగేళ్లలో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అత్యాచారాంధ్రప్రదేశ్‌గా మార్చేశాడు. రాష్ట్రంలో ప్రతి 8గంటలకు ఒక అత్యాచారం, 8 ఏళ్ల లోపు చిన్నారులపై ప్రతి 12గంటలకు ఒక రేప్, వారానికి సగటున నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారం, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటే అందుకు జగన్‌రెడ్డి పాలనా వైఫల్యమే కారణం. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతున్నాయంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నట్టు? నాలుగేళ్ల వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారంటే జగన్‌రెడ్డి ఏం సమాధానం చెప్తారు? దిశా చట్టం, దిశా యాప్ ఎక్కడ? జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6శాతం బాలికలు గర్భందాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447 మంది వ్యభిచార కూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. నాలుగేళ్లలో 30,196 మంది మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారని పార్లమెంటు సాక్షిగా వెల్లడికావడం సిగ్గుచేటు కాదా జగన్ రెడ్డీ? పాలనను గాలికొదిలేసి రాజకీయ లబ్ధి కోసం ప్రత్యర్థుల గొంతు నొక్కే పనిలో జగన్‌రెడ్డి బిజీగా ఉండటం వల్లే రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.



ఆడబిడ్డకు కష్టమొస్తే గన్ కంటే ముందు జగన్ వస్తాడన్న మహిళా మంత్రులు అత్యాచారాలు, మిస్సింగ్ ఘటనలపై ఏం సమాధానం చెప్తారు? ఏపీలో 1,33,447మంది వ్యభిచార కూపంలో చిక్కుకోవడం జగన్ రెడ్డిపాలనలో శాంతిభద్రతల వైఫల్యం కాదా? చంద్రబాబుపాలనలో ఆడబిడ్డగా పుట్టడం అదృష్టంగా భావిస్తే జగన్‌రెడ్డి పాలనలో ఆడబిడ్డగా పుట్టడం కంటే అడవిలో మానై పుట్టడం నయమంటున్నారు. నాసిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్నారు. నిత్యావసర ధరలు పెంచి గృహిణుల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టారు. వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన సంపూర్ణ పోషణపథకం... జగన్‌రెడ్డి పురుగుల పథకంగా మార్చేశారు. పాము కళేబరం ఉన్న ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు పంపిణీ చేయడమనేది... మహిళా సంక్షేమంపై జగన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. చిత్తూరుజిల్లా బంగారుపాళ్యం శాంతినగర్‌లోని ఓ అంగన్వాడీ సెంటర్లో పంపిణీచేసిన ఎండుఖర్జూరం ప్యాకెట్‌లో చనిపోయిన పాము వచ్చింది. ప్రభుత్వం సంపూర్ణ పోషణ కింద బాలింతలకు పంపిణీ చేస్తోంది పౌష్టికాహారమా లేక విషాహారమా? పాల ప్యాకెట్లు గ్యాస్ బాంబుల్లా పేలు తున్నాయని సెప్టెంబర్ 30వ నారా లోకేష్ ట్వీట్ చేసి నా ఎందుకు సమాధానం చెప్పలేకపోయావ్ జగన్‌రెడ్డీ? ప్రభుత్వ భవనాలకు, సరిహద్దు రాళ్లకూ వైసీపీ రంగులు వేయించడంపై ఉన్న శ్రద్ధ గర్భిణులకు నాణ్యమైన ఆహారం అందించడంలో జగన్‌రెడ్డికి లేదనడానికి ఈ ఘటనే ఉదాహరణ. తెలుగుదేశం హయాంలో విజయవంతంగా అమలు చేసిన బాలామృతం, ఫుడ్ బాస్కెట్, గిరిగోరుముద్దలు వంటి పథకాలన్నింటినీ సమీకృతం చేసి వైఎస్సార్ సంపూర్ణ పోషణ పేరుతో హడావుడి చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి పథకం అమలును మాత్రం గాలికొదిలేశారు. కుళ్లిన గుడ్లు, ముతక బియ్యం, పురుగుల చిక్కీలు పంపిణీ చేయడమే జగన్‌రెడ్డి చెబుతున్న సంక్షేమమని అనురాధ దుయ్యబట్టారు.

# కృష్ణా జలాలపై జగన్ ఎందుకు నోరు విప్పటం లేదు?

## రాష్ట్ర వాటా ఒక్క టీఎంసీ కూడా పోకూడదు: రామ్ గోపాల్ రెడ్డి

- కృష్ణా జలాల పునఃసమీక్షపై బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు జగన్ ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించాలి
- పాలమూరు ఎత్తిపోతలకు అనుమతులు వచ్చేవరకు జగన్ నిద్రపోయారా?
- ప్రతిపక్షనేతను వేధించడంపై పెడుతున్న శ్రద్ధలో సగం కూడా, ముఖ్యమంత్రి సొంతప్రాంత సాగునీటి ప్రయోజనాలపై పెట్టడం లేదు
- రాయలసీమకు అన్యాయం జరక్కుండా జగన్మోహన్ రెడ్డి కేంద్రంతో.. న్యాయస్థానాల్లో పోరాడాలి
- తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయించి ఏపీ ప్రభుత్వ వాదనలు వినిపించాలి
- రాష్ట్ర రైతాంగం కోసం జగన్ ఒకడుగు ముందుకు వేస్తే, టీడీపీ రెండడుగులు వేస్తుంది

అమరావతి: సాగునీటి రంగంలో జగన్‌రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాయలసీమ ప్రాంతం శాశ్వతఎడారిగా మారబోతోందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల కృష్ణానదీ జలాలను ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల చొప్పున కేటాయించారని, దాని ప్రకారమే ఇన్నాళ్లుగా ఉభయ తెలుగురాష్ట్రాలు నీటిని వినియోగించుకున్నాయన్నారు. కానీ తాజాగా తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులపై కొత్త వాదన చేయడంతో,కేంద్ర ప్రభుత్వం వారికి అనుకూలంగా కృష్ణాజలాల కేటాయింపుల్ని పునః పరిశీలన చేయాల్సిందిగా బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌ను ఆదేశించిందని రామ్ గోపాల్‌రెడ్డి తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వాదనపై కేంద్రం స్పందించి, కృష్ణా జలాల వినియోగంపై పునఃసమీక్ష చేయాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌ను ఆదేశించినా, జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కేంద్ర నిర్ణయంతో కృష్ణాజలాలనే నమ్ముకున్న రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నా, తనకు రాజకీయ జన్మనిచ్చిన ప్రాంతం మొత్తం ఎడారిగా మారే పరిస్థితులున్నా ముఖ్యమంత్రి మౌనంగా ఉండటాన్ని ఏమనాలి? ప్రతిపక్షనేత చంద్రబాబుని అక్రమ కేసులతో వేధించడంపై



పెడుతున్న శ్రద్ధలో సగం కూడా, ముఖ్యమంత్రి సొంతప్రాంత సాగునీటి ప్రయోజనాలపై పెట్టడం లేదని రామ్ గోపాల్ రెడ్డి విమర్శించారు.

### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం నుంచి 6 రకాల అనుమతులు పొందేవరకు జగన్ నిద్రపోయాడు

తెలంగాణ రాష్ట్రం అనుమతులు లేకుండా కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులపై ఏనాడూ జగన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం శరవేగంగా కొనసాగిస్తోంది. ఆ పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అభ్యంతరాలు లేవనెత్తినా తెలంగాణ సర్కార్ నిర్మాణ పనులు ఆపలేదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో స్టే ఉన్నాకూడా కేవలం కేంద్రప్రభుత్వ మద్దతుతోనే తెలంగాణ సర్కార్ ఆ పథకానికి సంబంధించి 6 రకాల అనుమతులు సాధించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తయితే, కృష్ణాజలాల్లో రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇదంతా తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి నిద్రపోయాడు తప్ప, ఏనాడూ కేంద్రప్రభుత్వం వద్ద తన వాదన చెప్పే ప్రయత్నం చేయలేదు. కనీసం తెలంగాణ ప్రభుత్వంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు కూడా చేయలేదు. ఇదంతా గమనిస్తే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తున్నట్టే కనిపిస్తోంది. తన స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వంతో అంటకాగుతున్న జగన్, ఏకంగా సీమ కే తీరని ద్రోహం చేయడానికి సిద్ధమయ్యాడు. కేంద్రం కృష్ణాజలాల వినియోగంపై పునః సమీక్ష చేయాలన్నప్పుడు అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయమని అడగలేని దుస్థితిలో జగన్ ఉండటం సిగ్గుచేటని రామ్ గోపాల్ రెడ్డి దుయ్యబట్టారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణంతో పాటు, శ్రీశైలం ప్రాజెక్ట్ లో తమ వాటాగా తెలంగాణ సర్కార్ ఇష్టానుసారం విద్యుదుత్పత్తి చేస్తూ, పరిమితికి మించి నీటిని దుర్వినియోగం చేస్తున్నా ఏపీ ప్రభుత్వం స్పందించ లేదు. నీటి వినియోగంలో తెలంగాణ అనుసరిస్తున్న నియంత్రత్వ విధానాలపై గతంలోనే సుప్రీంకోర్టులో ఉన్న కేసుల విచారణలో జగన్ ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోలేదు? పేరు ప్రఖ్యాతులు ఉన్న న్యాయవాదుల్ని నియమించి, ఏపీ వాదనలను సమర్థవంతంగా న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం నాలుగున్నరేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఎందుకు చేయలేదు? కృష్ణాజలాల విషయంలో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మెతకవైఖరితో అటు రాయలసీమకు, ఇటు కృష్ణాడెల్టాకు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని చివరి ఆయకట్టు భూములకు నీరందే పరిస్థితి లేకపోయినా ముఖ్యమంత్రిలో కించిత్ కూడా చలనం లేకపోవడం బాధాకరం.

అలానే కర్ణాటక ప్రభుత్వం గతంలో తుంగభద్ర నదిపై అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినప్పుడు కూడా ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు తెలపలేదు. ఆ ప్రాజెక్ట్ ను నేడు జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించిన కేంద్రప్రభుత్వం, రూ.5,339కోట్ల నిధులు విడుదల చేయడానికి సిద్ధమైంది. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తైతే, రాయలసీమకు తాగునీరు కూడా అందదు. ఇంత దారుణం జరుగుతున్నా కూడా జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఏనాడూ కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడింది లేదు.. కేంద్రం దృష్టికి సమస్యను తీసుకెళ్లింది లేదని రామ్ గోపాల్ రెడ్డి విమర్శించారు.

### కృష్ణాజలాలపై పునఃసమీక్ష చేస్తే రాష్ట్రం 100 టీఎంసీలు కోల్పోతుంది

సాగునీటి కేటాయింపులు ఒకసారి జరిగాక వాటిపై మరలా పునఃసమీక్షలు చేయడం అంటే అది నిజంగా ఏదో ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో అన్యాయం చేయడమే అవుతుంది. కృష్ణా ఆయకట్టు రైతాంగం ప్రయోజనాలు, ఏపీకి న్యాయంగా దక్కాల్సిన కృష్ణా జలాల పై ముఖ్యమంత్రి తక్షణమే నోరు విప్పాలి. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ పునఃసమీక్ష చేస్తే, కృష్ణాజలాల్లో ఏపీకి ఇప్పుడున్న 512 టీఎంసీల్లో దాదాపు 100 టీఎంసీలు తగ్గే అవకాశముంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి జరిగే నష్టం వర్ణనాతీతం. వాస్తవాలు తెలిసీ జగన్ మౌనంగా ఉండటం,, తెలిసితెలిసీ రైతులకు తీరని ద్రోహం చేయడం నిజంగా క్షమించరాని నేరం. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన జగన్మోహన్ రెడ్డికి, అన్నం పెట్టేవారిపై కనికరం లేకపోవడం విచారకరం. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల్లో జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులే ముందు వరసలో నిలిచింది. తన నియోజకవర్గం రైతులకు నాలుగున్న రేళ్లలో జగన్ చేసింది శూన్యమని అక్కడ నమోదైన రైతుల ఆత్మహత్యలే చెబుతున్నాయని రామ్ గోపాల్ రెడ్డి విమర్శించారు.

### స్వప్రయోజనాలకోసం సీమను శాశ్వతఎడారిగా మార్చేందుకు జగన్ సిద్ధమయ్యాడు

టీడీపీ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గతంలో అమలుచేసిన అనేక పథకాల్ని, సబ్సిడీలను జగన్మోహన్ రెడ్డి పూర్తిగా తీసేశాడు. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీకి మంగళం పాడటంతో రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం గతంలో రాయలసీమ రైతులకు కృష్ణాజలాలు అందించి, ఆ ప్రాంతంలోని చెరువుల్ని నింపి, సీమలో పంటల రక్షణ కోసం డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతిని అమలుచేసింది. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండి, ఉత్పత్తి పెరిగేలా చేయడంతో చంద్రబాబు హయాంలో సీమ రైతాంగం, వ్యవసాయం కళకళలాడింది. రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, కనీసం రాయలసీమ ఎత్తిపోతల పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న స్టేను ఎత్తేయించే ప్రయత్నం కూడా చేయలేదు. రాయలసీమపై, ఆ ప్రాంత ప్రజలపై జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రేమాభిమానాలు లేవు కాబట్టే, ఆ ప్రాంతాన్ని పూర్తిగా ఎడారిగా మార్చడానికి సిద్ధమయ్యాడు. తనకు, తన తండ్రికి రాజకీయ జీవితం ఇచ్చిన రాయలసీమ ప్రాంతం కోసం జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించాలి. కృష్ణా జలాల్లో ఏపీకి, సీమకు దక్కాల్సిన నీటి కేటాయింపులపై ప్రభుత్వం తరుపున సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేలా జగన్ కేంద్రంతో మాట్లాడాలి. రాయలసీమ బాగుకోసం జగన్ ఒకడుగు వేస్తే, టీడీపీ రెండు అడుగులు వేయడానికి సిద్ధంగా ఉంది. భవిష్యత్ తరాలను నాశనం చేసే దుర్మార్గపు చర్యలకు జగన్ స్వస్తి చెప్పకపోతే, అతని రాజకీయ జీవితం శాశ్వతం ముగిసిపోతుంది. తన స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేయడానికి సిద్ధమైన జగన్ రెడ్డికి ప్రజలు ఎన్నికల్లో కోలుకోలేని విధంగా బుద్ధిచెబుతారని రామ్ గోపాల్ రెడ్డి హెచ్చరించారు.

### మార్గదర్శి, రామోజీరావుపై యూరీరెడ్డి అతని కుటుంబ సభ్యుల షేర్ల కథలన్నీ..

# సజ్జల, జగన్మోహన్‌రెడ్డి స్క్రిప్ట్‌లో భాగమే: బీదా రవిచంద్ర

- యూరీ రెడ్డిని నిజంగా రామోజీరావు బెదిరించి షేర్లు బదలాయించుకుంటే, ఆర్‌వోసీకి, ఎన్‌సీఎల్‌టీకి ఎందుకు ఫిర్యాదు చేయలేదు?
- యూరీరెడ్డి ఇంటినుంచి బయటకు రాలేకపోతే.. మెయిల్ పెట్టినా, ఆనాడే షేర్ల బదిలీ ప్రక్రియ నిలిచిపోయేది కదా!
- సాక్షిలో విషపురాతలతో రామోజీరావుపై కథనా లు వండివార్చడం జగన్ డైరెక్షన్‌లో భాగమే
- జింకా నర్సయ్యను చంపి గనులు లాక్కున్నప్పుడు ఎవరి చెయ్యి ఎవరిని కాటేసిందో తెలియదా సజ్జలా?
- బంజారా హిల్స్ లో ఇంటిపక్క స్థలం యజమానిని బెదిరించి స్థలం గుంజుకున్న విషయం మరిచి సజ్జల నీచపు మాటలు



అమరావతి: మార్గదర్శి సంస్థ డిపాజిటర్లందరూ సంస్థ నిజాయితీగా వ్యవహరించినందునే తమ జీవితా లు బాగుపడ్డాయని సంతోషంగా చెబుతున్నా కూడా ఈ ప్రభుత్వం, జగన్మోహన్‌రెడ్డి రోజుకో కొత్త కథను తెర పైకి తెస్తూ, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత అయిన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుపై ఉన్న వ్యక్తి గత ద్వేషంతోనే మార్గదర్శిపై విషం చిమ్ముతోందని టీడీపీ నేత,మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర స్పష్టం చేశా రు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం మార్గదర్శిసంస్థ విషయంలో మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టే చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు.

మార్గదర్శి సంస్థ ఎప్పుడో అన్ని వివరాలతో ముగిం చేసిన అంశాన్ని నేడు జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం తెర పైకి తీసుకురావడం ముమ్మాటికీ కక్షసాధింపు చర్యలో భాగమే. 2016 సెప్టెంబర్ 20న రామోజీరావుని కలిసి న యూరీరెడ్డి, అతని కుటుంబం ఇన్నాళ్లు ఏమైంది. ఇప్పుడు బయటకు వచ్చిన యూరీరెడ్డి, తనను తుపాకీ తో బెదిరించి, షేర్లు బదలాయించుకున్నారని చెప్పడం ఎవరి డైరెక్షన్లో భాగమో ఆయనే చెప్పాలి. నిజంగా యూరీరెడ్డిని, అతని కుటుంబాన్ని రామోజీరావు భయ పెడితే, ఆనాడే తెలంగాణ ప్రభుత్వానికో, కేంద్ర ప్రభు త్వానికో ఎందుకు ఫిర్యాదు చేయలేదు? యూరీరెడ్డి కట్టుకథలు చెప్పాడని స్పష్టంగా తెలుస్తున్నా, సాక్షిపత్రిక కథనం మాత్రం రామోజీరావుకే యూరీరెడ్డి, అతని కుటుంబం జీవనోపాధి కల్పించిందని విషపురాతలు వండివార్చడం నిజంగా సిగ్గుచేటు. రామోజీరావు నిజం గా బెదిరింపులకు పాల్పడి ఫోర్జరీ సంతకాలతో షేర్ల బదలాయింపునకు పాల్పడితే,ఆయనకునిజంగా యూరీ రెడ్డి, అతని కుటుంబం భయపడి ఉంటే,నేరుగా వెళ్ల కుండానే మెయిల్ ద్వారా ఆర్‌వోసీ(రిజిస్ట్రార్ అఫ్ కంపెనీస్)కి ఫిర్యాదుచేయవచ్చు.. లేదా ఎన్.సీ.ఎల్.టీ (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్)కి ఫిర్యాదు చేయ వచ్చు. షేర్ల బదలాయింపు జరిగినప్పుడు యూరీరెడ్డి అతని కుటుంబం హైదరాబాద్‌లోనే ఉంది.మేం చెప్పిన కార్యాలయాలు కూడా అక్కడే ఉన్నాయి. తన ఇంట్లో నుండే యూరీరెడ్డి ఈ పనిచేసుంటే అనాడే షేర్ల బదలా యింపు నిలిచిపోయేది. ఇంత చిన్న లాజిక్కు తెలియ కుండానే యూరీరెడ్డి లాంటి మేధావి నేడు జగన్ డైరెక్ష న్లో చిలుక పలుకులు పలుకుతున్నాడా? ఏపీ సీఐడీ మార్గదర్శి సంస్థ తప్పుల్ని విచారిస్తున్నారని తెలిసి తాను బయటకు వచ్చానని యూరీరెడ్డి చెప్పడమనేది ముందు గా అతనికి అందిన స్క్రిప్ట్‌లో భాగమేనని రవిచంద్ర విమర్శించారు.

## అప్పుడు ఎవరి చెయ్యి ఎవరిని కాటేసిందో తెలియదా సజ్జలా?

'అదరించిన చెయ్యినే కాటేసిన రామోజీ' అని అవి నీతి పత్రిక సాక్షిలో విషపురాతలు రాయించిన సజ్జల రామకృష్ణారెడ్డి గత చరిత్ర ఏమిటి? గతంలో నిన్ను రామోజీరావు, ఈనాడు సంస్థలే తీర్చిదిద్దాయనే విష యం గుర్తులేదా సజ్జలా? ఆదరించిన చేతుల్ని నరక డం.. అన్నం పెట్టిన వారికి సమాధికట్టడం సజ్జలకు, జగన్మోహన్‌రెడ్డికి తెలిసినంతగా మరెవరికీ తెలియదనే చెప్పాలి. జింకా వెంకటనర్సయ్య అనే బీసీని కిరాతకం గా చంపేసి, అతని గనుల్ని లాక్కున్నప్పుడు.. బంజారా హిల్స్‌లో ఇంటిపక్కన ఉండే స్థలం కోసం ఆ స్థల యజ మానిని బెదిరించినప్పుడు వైఎస్ కుటుంబం ఏ చెయ్యి ని నరికిందో,ఎవరి జీవితాల్ని రోడ్డున పడేసి పైకొచ్చిం దో సజ్జలకు గుర్తులేదా? ఇతరుల వైపు వేలు చూపించే ముందు తాము ఎక్కడినుంచి వచ్చామో సజ్జల, జగన్మో హన్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. అధికారంలోకి రావడానికి తల్లిని, చెల్లిని వాడుకొని, అవసరం తీరాక వారిని గెం టేసిన జగన్ నైజం... అధికార పిచ్చితో తండ్రి శవాన్ని చూడటానికి వచ్చే ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించు కునే ప్రయత్నం చేసిన జగన్ నీతిమాలినతనాన్ని మర్చి పోయావా సజ్జలా? సొంత బాబాయ్‌ని కిరాతకంగా చంపించి,అధికారం కోసం ఆ నేరాన్ని చంద్రబాబు పైకి నెట్టిన దుర్మార్గపు చరిత్ర ఎవరిదో సజ్జల, సాక్షి మీడి యాకు తెలియకపోయినా ప్రజలకు బాగా తెలుసునని రవిచంద్ర అన్నారు.

## జగన్ దోపిడీ, అవినీతిని ఆధారాలతో ప్రజల ముందు ఉంచడమే రామోజీరావు, ఆయన మీడియా చేసిన తప్పు

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు.. దుర్మార్గాలు, జగన్ అవినీతి, దోపిడీని రామోజీరావు తన మీడియా ద్వారా వాస్తవాలతో ప్రజలకు తెలియచేస్తున్నారన్న అక్కసుతోనే ఆయనపై వైసీపీ ప్రభుత్వం కక్షకట్టింది నిజం కాదా? కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు గుర్తుచేయడం.. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయమని రామోజీరావు కోరడమేనా జగన్ దృష్టిలో ఆయన చేసిన నేరం? జగన్ ధన దాహంతో ల్యాండ్, శాండ్, మైనింగ్, మాఫియాలకు పాల్పడుతున్న వైనాన్ని కళ్లకు కట్టినట్టు ప్రజల ముందు ఉంచడమేనా రామోజీరావు చేసిన తప్పు? గతంలో తన తండ్రి పాదయాత్రను పతాకశీర్షికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన ఈనాడు-ఈటీవీ యాజమాన్యాలు, ఇతర మీడియా సంస్థలు అనాడు తండ్రీకొడుకులకు మంచిగా కనిపించి, నేడు చెడ్డవి ఎందుకు అయ్యాయో ప్రజలు గ్రహించలేరు అనుకుంటున్నారా? జగన్మోహన్ రెడ్డి పాదయాత్రను ఈనాడు-ఈటీవీ, ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ సంస్థలు విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లింది నిజంకాదా? ఇవేవీ నేడు ముఖ్యమంత్రికి, సకలశాఖల మంత్రి సజ్జలకు గుర్తులేవా? కాటికి కాళ్లుచాపుకున్న వ్యక్తుని నేడు రామోజీరావుని హేళన చేయడం సజ్జల సంస్కార హీనతకు నిదర్శనం. వైసీపీ ప్రభుత్వ అరాచకాలు, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలు దుశ్చర్యలను ప్రశ్నించేవారిపై అక్రమకేసులు పెట్టడం.. మీడియా సంస్థలకు పచ్చకండువాలు, పచ్చమీడియా అని ముద్రవేయడం జగన్మోహన్‌రెడ్డికి అలవాటుగా మారిందని రవిచంద్ర మండిపడ్డారు.

ముఖ్యమంత్రి.. సజ్జల ఎవరు వచ్చినా స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ శిక్షణా కేంద్రాల్లోని పరికరాలు.. ఫైబర్ నెట్ ఫలాల్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తాం

ముఖ్యమంత్రి, మంత్రులు, సజ్జల రామకృష్ణారెడ్డి, డీజీపీ ఎవరు వచ్చినా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణాకే ంద్రాలను...వాటిలోని పరికరాలను, అలానే ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఫలాలను కళ్లకు కట్టినట్టుచూపించడానికి మేం సిద్ధం. ఎవరు వస్తారో రావచ్చు. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ద్వారా 10 లక్షల కుటుంబాలకు కేవలం నెలకు రూ.149లకే టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాలు అందించడమేనా జగన్ దృష్టిలో చంద్రబాబు చేసిన తప్పు? దేశానికే బెస్ట్ మోడల్ గా నిలిచేలా చంద్రబాబు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను అమలు చేశాడని ఆ మోడల్ ను అన్ని రాష్ట్రాలు పరిశీలించాలన్న నాటి ప్రధాని మోదీ ప్రశంసలు జగన్మోహన్ రెడ్డికి వినిపించలేదా..కనిపించలేదా అని రవిచంద్ర ప్రశ్నించారు.

## తప్పుడు కేసులతో గిట్టని మీడియా సంస్థల్ని, టీడీపీని జగన్ నియంత్రించలేడు

కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు కావాలని పనిగట్టుకొని మరీ గిట్టనివారిపై తప్పుడు కేసులు వేస్తోంది జగన్మోహన్ రెడ్డికాదా? అధికారంలోకి రాకముందు, వచ్చినప్పటినుంచీ జగన్ అతని నీలిమీడియా చంద్రబాబుపై, ఆయన కుటుంబంపై విషప్రచారం చేస్తోంది నిజం కాదా? ఆధారాలు లేకుండా అవాస్తవాలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తోంది వాస్తవం కాదా? చంద్రబాబు, లోకేశ్ లపై జగన్ సర్కార్ పెడుతున్న కేసులన్నీ తప్పుడు కేసులేనని, రాజకీయ కక్ష సాధింపుల్లో భాగమేనని ప్రజలు గ్రహించారు. వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్.. రామోజీరావులాంటి వారిపై తప్పుడు కేసులు పెడితే మిగిలిన మీడియా సంస్థలు వాళ్ల దారికి వస్తాయని.. చంద్రబాబుని జైలుకు పంపితే టీడీపీ లేకుండా పోతుందని పగటికలలు కంటున్నారని రవిచంద్ర ఎద్దేవా చేశారు.

---

# హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు

### నియామకపు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి



హరినాథ్ నూనెపల్లి



కిరణ్మయి మండవ



సుమతి జగడం



న్యాపతి విజయ్

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా పలు హైకోర్టులకు న్యాయ మూర్తుల నియామకం, బదిలీలపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులను నియమించారు. ఏపీ హై కోర్టు అదనపు జడ్జిలుగా నూ నెపల్లి హరినాథ్, మండవ కిరణ్మయి, జగడం సుమతి, న్యాపతి విజయ్ పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేయగా ... వారి నియామకానికి సం బంధించిన ఉత్తర్వులు బుధవారం వెలు వడ్డాయి. ఈ నలుగురితో పాటు దేశ వ్యాప్తంగా పలు హైకోర్టులకు 11మంది అదనపు న్యాయమూర్తులు, న్యాయమూర్తు లను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించారు. అలాగే, దేశ వ్యాప్తంగా పలు హైకోర్టుల్లో 18మంది జడ్జిలను వేరే హైకోర్టులకు బదిలీ చేసినట్టు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తితో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఈ ఆదేశాలు వెలువరించినట్టు తెలిపారు.

---

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టిస్తుంది

### ప్రజాబలంతో త్వరలో వైసీపీ భూస్థాపితం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధీమా వ్యక్తం చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని బుధవారం పసుమర్రులో 'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి.. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి స్థానికులకు వివరించారు. చంద్రబాబు ఆరోగ్యం చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ స్థానిక చర్చిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొల్లు రవీంద్ర విషయంలో జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వీటన్నింటికీ పరాకాష్ఠ. సరిగ్గా ఇదే సమయంలో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబుకి ఇచ్చే లీగల్ ములాఖత్‌లలో కోత పెట్టారు. ఎవరి ఆదేశాల మేరకు, ఎవరి కళ్లల్లో ఆనందం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. జైల్లో ఇతర ఖైదీలు ఇబ్బంది అనే కారణాన్ని ఎలా సమర్థించుకుంటారు? 40 రోజులుగా లేని ఇబ్బంది ఈ రోజే వచ్చిందా? లీగల్ ములాఖత్‌లలో కోత పెట్టడం ద్వారా చంద్రబాబుకు కనీస న్యాయ సహాయం అందకుండా చేయాలని మరో కుట్ర పన్నుతున్నారని ఆక్షేపించారు. ఒకవైపు ఆయన మీద కేసుల మీద కేసులు పెట్టి జైల్లో నుంచి బయటకు రాకుండా చూడాలని కుయుక్తులు పన్నుతూ... మరోవైపు ఆయనకు హక్కుగా ఉన్న ములాఖత్‌లకు కూడా కోత పెట్టడం అంటే... అసలు మనం ఏ ప్రజాస్వామ్యంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు రక్షణ ఎక్కడ? అని ప్రశ్నించారు. వైకాపా సోషల్ మీడియా నారా భువనేశ్వరమ్మ, బ్రహ్మణమ్మ గురించి కూడా అవాకులు, చవాకులు, నీచమైన రీతిలో విషం చిమ్ముతూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. వైకాపాకు కక్ష సాధింపులో ఉన్న శ్రద్ధ రాష్ట్రాభివృద్ధిపై లేదని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా, జనసేన కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. ప్రజాబలంతోనే త్వరలో వైకాపాను భూస్థాపితం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షుడు జవ్వాజి మదన్ మోహన్, నియోజకవర్గం రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, మరియు పసుమర్రు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ర్యాలీలు

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 36వ రోజూ కొనసాగిన నిరసనలు

**'బాబుతో నేను' కార్యక్రమం ద్వారా ఇంటింట ప్రచారం - ప్రజావేదికలు నిర్వహించి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించిన టీడీపీ శ్రేణులు**



అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ పార్టీ నేతలు, శ్రేణుల నిరసనలు 36వ రోజు బుధవారం కూడా కొనసాగాయి. నియోజకవర్గ కేంద్రాలలో రిలే నిరహార దీక్షలు కొనసాగిస్తున్నారు. బాబుతో నేను కార్యక్రమం ద్వారా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజావేదికలను నిర్వహించి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. నల్ల రిబ్బలతో నిరసనలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు వీరభద్ర స్వామి ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడకశిర ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి మారెమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం బొంతలపల్లి గ్రామంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామదేవత సత్తెమ్మకు పూజల నిర్వహించి నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ దంపతులచే జగ్గంపేటలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద తొమ్మిది రోజులపాటు నవగ్రహ శాంతి హెూమం నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు పీటలపై గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడపా భరత్ బాబు, కామరాజు పేట ఎంపీటీసీ సభ్యురాలు అడపా సుహాసిని దంపతులు కూర్చోని హెూమం నిర్వహించారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం మొవ్వ మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు వీర్ల నరేష్ కనక దుర్గమ్మకు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు విడుదల కావాలని కోరుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అధ్వర్యంలో మహిళలు నోటికి నల్ల రిబ్బన్లతో మౌనదీక్ష చేపట్టారు. ఏలూరు జిల్లా పోలవరం ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పోలవరంలోని గోదావరిలో దిగి నిరసన తెలియజేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి 11వ రోజు సైకిల్ యాత్ర చేశారు. అద్దంకి మండలం శింగరకొండ ఆలయం నుంచి గోవాడ వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఒడిశాలోని భువనేశ్వర్ లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు.
























# క్విట్ జగన్ యువత నినాదం కావాలి!

రాష్ట్ర భవితకు యువత కంకణ బద్దులు అయి క్విట్ జగన్ నినాదంతో యువత కదం తొక్కాలి. నవ్యాంధ్రా నవనాడులను నలుచుకు తింటున్న,తమ బతుకులను, భవిష్యత్‌ను నాశనం చేస్తున్నఅవినీతి, అరాచక, అనైతిక, అసమర్థ పాలకులను పారదోలేవిధంగా మరో స్వాతంత్ర పోరాట స్పూర్తితో క్విట్ జగన్ అనే నినాదంతో యువజనం కదం తొక్కాలి. అలసత్వం, నిర్లిప్తత వీడి యువత చైతన్యం కావాలి. సమాజంలో నెలకొన్న జడత్వం నుంచి సామాజిక చైతన్యానికి యువత నడుం బిగించాలి. ప్రాధానంగా ప్రజాస్వామ్యంలో పౌరులకు వున్న ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాలి. యువత నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగితే రాజకీయ మురుగును ప్రక్షాళించ గలుగుతారు. అవినీతి, ఆర్థిక నేరాలలో కూరుకు పోయిన వారిని తప్పించి నేరమయ జీవితాలకు అతీతంగా వున్న మంచి నాయకులను ఎన్నుకొనే ప్రక్రియకు యువత నాంది పలకాలి. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించే వారికి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి. ఓటుకు నోటు, మద్యం మరెన్నో లోపాయికారి ప్రలోభాలకు లొంగకుండా ఎంతటి నాయకులను అయినా దూరం పెట్టి ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పారదర్శకంగా పనిచేసే నీతి వంతులైన నాయకులకు యువత ప్రాధాన్యత ఇవ్వాల్సిన తరుణం ఏర్పడింది. ఆశించిన నవసమాజ నిర్మాణం ఆకాశం నుండి ఊడి పడి సమసమాజ నిర్మాణం జరగదు. సమాజంలో వున్నవివేకవంతమైన యువతే ఆ లక్ష్య సాధనకు పూనుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో అలుముకున్న చీకట్లను పారద్రోలడం అంత సులువైన పనికాదు. అలా అని చీకటిని తిట్టు కొంటూ కూర్చో కుండా మనిషిగా మీ వంతుగా చిరు దీపాన్ని వెలిగిస్తే కొంత పరిధిలో నైనా చీకటిని పారద్రోల వచ్చనే సైద్ధాంతిక భావం ప్రతి ఒక్కరిలో రావాలి. ఎన్నికల్లో ఓటు వేసే యువత తలచుకొంటే అవినీతి నేతలను వెలివెయ్యడమే కాదు, అవినీతి రహిత నాయకులకు పట్టం కట్టే పటుత్వం యువతది. యువత నిర్లక్ష్యంగా, నిర్వేదంతో ఉంటే సమాజాన్ని చెతన్యం చెయ్యడం కాదు, చేజేతులా చెడును కొనితెచ్చు కోవడమే అవుతుంది. భావితరాలను సైతం చీకటి దారిలో పయనింప చేసిన వారు అవుతారు. భవితకు మార్గదర్శకులు అయిన యువత ఈ తరుణంలో పూనుకొని పారదర్శకమైన నాయకుడికి ప్రభుత్వ ఏర్పాటుకు,భవిష్య దర్శనం చెయ్యడానికి నడుం బిగించాలి యువత. సత్ సంకల్పంతో రాజకీయాలను ప్రక్షాళించాలి. యువత సంకల్పానికి ఎదురోడ్డే శక్తులే లేవు.

దార్శనికత మచ్చుకైనా నాయకుడి ఏలుబడిలో యువతకి వర్తమానమే కాదు భవిష్యత్ కూడా లేదని యువత గుర్తించాలి. యువతకి,నైతిక విలువలు ప్రజ్వరిల్లంప చేసి ప్రగతి పథం వైపు నడిపించే సమర్ధవంతమైన, దార్శనికత వున్న నాయకత్వం అవసరం. ఆదర్శాలు నూరిపోసి యువతకి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి యువత భవితను అంధకారం చేసిన వాస్తవాలను గుర్తించాలి. పగ, ప్రతీకారం, విద్వేషం, విధ్వంసంతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. అసమర్ధత, అవినీతి, అవ్యవస్థ, స్వార్థం వంటి సమస్యలు యువత ముందు వున్న సవాళ్ళు. యువత క్రియాశీలంగా వ్యవహరించవలసిన తరుణం ఇది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు గుర్తించి యువత తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా యువతే కనిపిస్తున్నారు.వారిలో అత్యధికులు స్వయం ఉపాధికల్పన, ఉద్యోగ ప్రయత్నాల్లో వున్న వారే. తమ భవిష్యత్‌ను తీర్చి దిద్దు కోవాల్సిన భాధ్యత యువతదే. అసమర్ధుల, అక్రమార్కుల, అవినీతిపరుల పాల పడిన భావి నవ్యాంధ్రా నిర్మాణం గాడిలో పడాలి అంటే యువజనమే కీలకం. ఆ దిశగా యువతరం ముందడుగు వెయ్యాలి. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు గుర్తించి యువత తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. రాష్ట్రానికి ఎటువంటి దురవస్థ దాపురించిందో, రాష్ట్రం, ప్రజలు ఎంత నష్టపోవాల్సి వచ్చిందో యువత గుర్తించాలి. అదర్శాలు నూరిపోసి యువతని ఖిరిడీ కొట్టించి అధికారంలోకి వచ్చి తన రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్రానికి యువతే పెద్ద సంపద. అటువంటి యువత అనేక సమస్యలతో సతమతమౌతోంది. మాదకద్రవ్యాలు, మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలుగా మారు తున్నారు. రాజకీయాలకు విద్యావంతులైన యువత దూరంగా ఉంటున్నారు. చైతన్యవంతమైన యువత నేడు రాజకీయాలలోకి రావాలి విలువలు పెంచాలి. ఎంతో బాధ్యతతో వ్యవహరించవలసిన సమయమిది. తమ జీవితాలను బాగుచేసే పాలకులను యువత ఎన్నుకోవాలి.

నియంతలను నిలదీసే నైతిక బలిమికి యువతే ప్రాతిపదిక కావాలి.అసమర్థ పాలన యువత గౌరప్రద జీవనాన్ని నాశనం చేసింది. నిరుద్యోగం, పేదరికం బారిన పడి యువత కుంగి పోతుంది. ప్రజలేన్నుకొన్న ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చడానికి కాకుండా దోపిడి విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలను ఆస్తులను తమ ఆస్తులుగా దోపిడీ చేస్తున్నారు.తాయిలాల ఉరవడిలో కొట్టుకు పోతున్న యువత విచక్షణ లేకుండా ఓట్లు వేయడం వలన ఇలాంటి పరిస్తితులు ఉత్పన్న మవుతున్నాయి. నేడు నిజం తెలుసు కొని ప్రతి దాన్ని ప్రశ్నించే సంస్కృతికి యువత అలవాటు పడాలి. యువత తలచుకొంటే సాధ్యం కానిది లేదు. యువత కొత్త ఎజెండాతో తమ భవిష్యత్‌ను నిర్దేశించుకోవాలి. ప్రశ్నించే అవసరం, అవకాశం,హక్కు,రాజ్యాంగం కల్పించింది. తమ వైఫల్యాలకు ,అవినీతికి సమాధానం చెప్పలేక ప్రభుత్వం బలవంతంగా, క్రూరంగా నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నది.ప్రస్తుత పరిపాలనలో యువతకు కొత్తగా జరిగిన మేలు ఏమిటో ప్రశ్నించుకోవాలి. ఎన్నో ఆశలతో జగన్మోహన్ రెడ్డికి అధికారం అప్పగించిన యువత, నిరుద్యోగులు తమ భవితకు నడుం బిగించాలి. అసమర్ధుల పాలనలో నిరుద్యోగుల భవిత దయనీయంగా తయారైంది. ఉద్యోగం, ఉపాది, శిక్షణ అందుబాటులో లేక నిరుద్యోగులు భవిష్యత్ ఆందోళనకరం. యువతే రాష్ట్ర ఖజానా, ఉద్యోగితలేని రాష్ట్రం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. చదువుకున్న యువజనం ఉద్యోగ అవకాశాలు కానరాక పడుతున్న వేదన అంతులేనిది.అధికారం కోసం యువతకి తియ్యటి మాటలు చెప్పి వారిని భ్రమల్లో ముంచి గద్దెనెక్కాక వారి మొర ఆలకించడం లేదు.

అధికారం కోసం యువతకి గంపేడు ఆశలు కల్పించి గద్దెనెక్కాక నిరుద్యోగ యువతను దారుణంగా దగా చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.అధికారంలోకి రాగానే మొట్ట మొదట చేసే పని ప్రభుత్వ ఉద్యోగాల్లో కాళీగా వున్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయ్యడమే అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతని బులిపించి అధికారంలోకి వచ్చారు. నాలుగున్నరేళ్ళు దాటినా ఎటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిరుద్యోగులను వంచించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.17లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకొని 5.13లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాకా 34లక్షల మంది ఉపాధి, ఉద్యోగావకాశాలకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. 5ఏళ్లలో అయిదు లక్షల మందికి ఉద్యోగాలిచ్చినట్లు అసెంబ్లీలో అప్పటి పరిశ్రమల మంత్రి చెప్పారు. కొత్త పరిశ్రమలు తేకపోగా ఉన్న కంపెనీలు తరిమేసి 34 లక్షల మంది యువతకు ఉఫాధి దూరం చేశారు. టీడీపీ హయాంలో యువతకు కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ, బ్యాంకు రుణాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం వాటిని ఆపేశారు.ఉద్యోగ, ఉపాధి కల్పన కేంద్రంగా ఉన్న అమరావతిని ఆపేసి 15లక్షల? ఉద్యోగాలకు గండి కొట్టారు. ఉపాధికి ఊతం ఇచ్చే విదేశీ విద్య, స్వయం ఉపాధి రుణాలు స్కిల్ డెవలప్‌మెంట్, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్ రద్దు చేశారు. యువతకి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఐటీ అభివృద్దితో 34వేల మందికి ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధితో 70వేల మందికి ఉద్యోగావకాశాలు, ఉద్యోగ కల్పన జరిగింది, నైపుణ్యాభివృద్ధి శిక్షణలో దేశంలో మొదటి స్థానం సాధించింది.గత ప్రభుత్వం ఐదేళ్లలో 2సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలిస్తే ప్రతి ఏటా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. బ్యూరో ఆఫ్ పోలీసు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బిపిఆర్‌డి) గణాంకాల ప్రకారం 2020 జనవరి 1నాటికి రాష్ట్రంలో 14,341 పోలీసు ఉద్యోగాలు ఖాళీలుంటే? ఇంతవరకు ఒక్క ఉద్యోగం భర్తీ చేయ్యలేదు.

గత ప్రభుత్వ హయాంలో యువత ఉపాధికి గణనీయమైన కృషి జరిగింది. గత ప్రభుత్వం ప్రతి నెలా రూ.2,000 చొప్పున 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే దానిని జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగులకు ద్రోహం చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్లు, సబ్సిడితో బ్యాంకు రుణాల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి నిరుద్యోగుల పొట్టకొట్టారు. పలువిభాగాల్లో కాళీగా వున్నఉద్యోగాల భర్తీకి కార్యాచరణ లేదు. వచ్చిన పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోయి, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు లేక నవ్యాధ్రంలో నిరుద్యోగం పెరిగిపోయింది. గత ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో యువత ఉపాధికల్పనకు మరో విఘాతం అయింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత గంజాయి, డ్రగ్స్, వంటి మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను పాడు చేసుకొంటున్నారు. అడుగడుగునా వంచించే ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు యువత వివేకవంతం కావాలి. యువతీ, యువకులు రాష్ట్రంలో నిర్ణాయక శక్తులుగా ఎదిగి తమ భవిష్యత్ కి మేలు బాటలు వేసుకోవాలి. నవసమాజ స్థాపన అయినా, జాతిహిత నిర్మాణమైనా యువశక్తితోనే సాధ్యం. రాష్ట్ర సంపద యువత, ఏ దేశ, రాష్ట్ర పురోగమనంలో నైనా యువతరానిదే కీలకపాత్ర. ఉత్తేజంలోనూ, ఉత్పత్తిలోనూ, ముందుండాల్సిన రాష్ట్రం మనది. జగన్ రెడ్డి పాలనలో స్వార్ధ రాజకీయ కాలుష్యం కూడా యువతను పెడ తోవ పట్టిస్తోంది. కావునా యువతరమే సమసమాజ నిర్మాణానికి సారథులై, నవ్యాంధ్రా నిర్మాణానికి వారధులై. రాష్ట్ర ప్రగతికి నిచ్చెన మెట్లవ్వాలి. అందుకే క్విట్ జగన్ నినాదంతో యువత ముందుకు సాగాలి.

# హిట్లర్‌ని మించిపోతున్న జగన్ రెడ్డి అరాచకం

- బాధితులకు అండగా నిలిస్తే పోలీస్ కేసులు పెడతారా?
- భువనేశ్వరిని కలవకూడదంటూ నోటీసులివ్వడం సిగ్గుచేటు
- తల్లి వర్ధంతి కార్యక్రమాలకు వెళ్లకుండా కొల్లు రవీంద్ర అడ్డగింత దుర్మార్గం
- అణచివేయాలని ప్రయత్నిస్తే అణగదీస్తామని హెచ్చరించిన బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి




విజయవాడ చైతన్యరథం: హిట్లర్‌ని మించిపోతున్న జగన్ రెడ్డి అరాచకం అని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ విభాగం ఆధ్వర్యంలో గురుమూర్తి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు రోడ్డెక్కితే అరెస్టు, నిరసన తెలిపితే అరెస్టు, నోరెత్తితే నోటీసు అనేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. రాజమండ్రిలో నారా భువనేశ్వరిని కలవకుండా రాష్ట్రం మొత్తం పోలీసు వారు విధిస్తున్న ఆంక్షలకు, కొల్లు రవీంద్రని రెండు రోజులు పాటు అక్రమంగా నిర్బంధించి తల్లి వర్ధంతి కార్యక్రమంలో కూడా పాల్గొనకుండా చేసినందుకు నిరసన తెలియచేసి మీడియాతో మాట్లాడుతూ జగన్ రెడ్డి వ్యవహార శైలి అనుమానాస్పదంగా ఉందన్నారు.

జగన్ రెడ్డి మానసిక స్థితిపై నిపుణులైన వైద్యులతో అధ్యయనం చేయాలన్నారు. నాలుగేళ్లుగా తాడేపల్లిలో దాక్కున్న జగన్ రెడ్డి, ఇప్పుడు చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక తప్పుడు కేసులో అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. ప్రభుత్వ విధానాలను నిరసించే హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించింది. పౌర హక్కుల్ని, ప్రజాస్వామ్యాన్ని హరించేలా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. చంద్రబాబును అక్రమ కేసులో జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డి, ఇప్పుడు ఆయన సతీమణికి సంఘీభావం తెలిపేందుకు ఎవరూ రాకూడదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్రను రెండు రోజులుగా గృహ నిర్బంధంలో ఉంచడం దుర్మార్గం. వారి తల్లి వర్ధంతి కార్యక్రమాలకు కూడా వెళ్ల నీయకుండా, బంధువులెవరూ వారి ఇంటికి రాకుండా అడ్డుకోవడాన్ని మించిన నియంతృత్వం ఇంకోటి ఉండదు అన్నారు. హిట్లర్, గడాఫీ లాంటి ఎంతో మంది కాకలు తీరిన నియంతలు ప్రజావ్యతిరేక విధానాలతో కాలగర్భంలో కలిసిపోయారు. జగన్ రెడ్డి అనే పిచ్చి తుగ్లక్ రెడ్డికి కూడా అంతకు మించిన దుస్థితి తప్పదని గురుమూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, రాష్ట్ర నగరాల సాధికార కమిటీ కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులు వల్లూరు మధుసూదన్ రావు, బెజవాడ తిరుపతి గౌడ్, పీతా గోపీచంద్, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల గౌడ సాధికార కమిటీ కన్వీనర్లు సొంటి శివరాం ప్రసాద్ గౌడ్, పామర్తి కిషోర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ బత్తుల దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా తూర్పు కాపు సాధికార కమిటీ కన్వీనర్ కరణం వెంకటరమణ, రాష్ట్ర సంచార జాతుల నాయకులు కత్తుల మణికంఠ, బీసీ నాయకులు బలగం కొండ, సింగం సుబ్రహ్మణ్యం, అడ్డూరి సత్య ప్రకాష్ నందం భవాని ప్రసాద్, వల్లూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాపేశ్వరంలో 'బాబుతో నేను' కార్యక్రమం

- వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవ్వడం ఖాయం
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట (చైతన్యరథం): మండలం, తాపేశ్వరం గ్రామంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు "బాబుతో నేను" కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. టీడీపీ శ్రేణులతో కలసి క్లస్టర్ 2లో యూనిట్ 10లో ఆయన ఇంటింటికి పర్యటించి చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల వివరాలను ప్రజలకు తెలియ జేశారు. ఎమ్మెల్యే పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలతో, హారతుల తో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాపేశ్వరం గ్రామంలో ప్రతీ వీధిలోను ప్రజలు చక్కగా స్పందిస్తున్నారని, చంద్రబాబు నాయుడు బయటకు ఎప్పుడు వస్తారని అడుగుతున్నారని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మొదట అరెస్టు చేసే టప్పుడు 3 వేల కోట్లు స్కామ్ అన్నారని, దాన్ని కాస్తా కోర్టుకు వెళ్ళేటప్పటికి 370 కోట్లు చేశారని, కాని ఇవాళ విచారణకు వచ్చేటప్పటికి 27 కోట్లు అంటున్నారన్నారని, కాని ఎక్కడ ఏ ఋజువు చూపించలేక పోయారన్నారు. ఏ తప్పు చెయ్యని ఒక నిరపరాధిని జైలులో పెట్టించిన జగన్ 43 వేల కోట్లు అవినీతి చేసి బెయిల్ పై బయటకు వచ్చి 10 సంవత్సరాలు అయ్యిందని, కాని వాయి దాలకు ఎప్పుడు కోర్టుకు వెళ్ళకుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారన్నారు. సొంత బాబాయిని చంపించిన, కన్న తల్లిని, తోబుట్టువుని బయటకి పంపిన వాడు ఇవాళ బయట తిరుగుతూ సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఇది మన రాష్ట్రం యొక్క దౌర్భాగ్య పరిస్థితి అని ఎమ్మెల్యే జోగేశ్వరరావు అన్నారు. ఆపదలో ఉన్నప్పుడు నిజమైన స్నేహితుడిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి టీడిపి, జనసేన కలిసి పోటీ చేస్తున్నాం అని అఫిషియల్ గా అనౌన్స్ చేసి సంఘీభావం ప్రకటించారంటే ఆయనే తెలుగుదేశంపార్టీకి నిజమైన స్నేహితుడని అన్నారు. 175 నియోజక వర్గాలలో ఉన్న ఉమ్మడి అభ్యర్థులను టీడీపీ, జనసేన నాయకులు, కార్యక ర్తలు కలసికట్టుగా పనిచేసి గెలిపించుకోవలసి భాధ్యత అందరిపై ఉందన్నారు. అనాడు కాంగ్రెస్ హయాంలో హౌస్సింగ్‌లో స్కామ్‌లు జరిపి తాపేశ్వరం పేరు ప్రతిష్టలు ఏ రకంగా చెడగొట్టారో ఇవాళా రోడ్లు విషయం వచ్చేటప్పట కి అయ్యబాబోయ్ తాపేశ్వరమా అనే పరిస్థితికి ఈ వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ యొక్క సంకీర్ణ ప్రభుత్వం రావటం ఖాయమని వచ్చిన వెంటనే తాపేశ్వరం గ్రామం లో ఇంకా ఇళ్ళ స్థలాలు రాకా ఆగిపోయిన అర్హుల ందరికీ ఇళ్ళ స్థలాలు తాపేశ్వరంలోనే ఇచ్చే భాధ్యత నాది అని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా తాపేశ్వరం బైపాస్ రోడ్డుతో సహా అన్ని రోడ్లు పూర్తి చేస్తానని, అదేవిధంగా పంచాయితీలో మనం గెలిచినప్పటికీ పారిశుధ్య సిబ్బందిని పెంచుకోవటానికి కూడా అనుమతి ఇవ్వకుండా పారిశుధ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న ఈ వైకాపా ప్రభుత్వానికి మన ప్రభుత్వం రాగానే అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తాపేశ్వరం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే భాద్యత, తాపేశ్వరం కాజా ఎంత మధురంగా ఉంటుందో అంతకన్నా తాపేశ్వరం గ్రామం మరింత మధురమని చెప్పుకునేలా చేసే భాద్యత తనదని ఎమ్మెల్యే అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్.సి లకు అమలు చేసిన పథకాలలో 26 పథకాలను ఈ వైకాపా ప్రభుత్వం రద్దుచేసిం దంటే దళితులపై ఎంత చిన్నచూపో గమనించా లన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి టీడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వంకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని తిరిగి ముఖ్యమంత్రిని చెయ్యాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రి దేవినేని ఉమను గృహనిర్బంధం చేసిన పోలీసులు

- రైతాంగ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళకుండా అడ్డంకులు

మైలవరం (చైతన్యరథం): మాజీ మంత్రి దేవినేని ఉమను పోలీసులు గృహనిర్బందం చేశారు. గొల్లపూడిలోని ఉమా ఇంటిని ఉదయం 8 గంటలకే చుట్టుముట్టిన పోలీసులు.. ఆయనను బయటకు రానివ్వ కుండా అడ్డుకుంటున్నారు. రైతాంగ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్న ఆయనను బయటకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. ముందస్తు సమాచారం లేకుండా పోలీసులు తనను గృహనిర్బంధం చేయడంపై ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎలాంటి నిరసనలు చేపట్టకుండా నేతలను పోలీసులు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. "దసరా శరన్నవరాత్రుల వేళ సీఎం ఏమీ ఆలోచిస్తున్నారు? భవానీ భక్తులు విజయవాడకు రాకూడదని ఆంక్షలా?. 10 లక్షల మంది భక్తులు వచ్చే విజయవాడ మహానగరంలో భయాందోళనలు సృష్టిస్తున్నారు. భక్తులను కాపాడాల్సిన పోలీసులను తెదేపా నాయకులు, కార్యకర్తల ఇళ్ల దగ్గర మోహరించారు.

రాజమహేంద్రవరంలో భువనేశ్వరిని కలవడానికి వెళ్తుంటే పోలీసులను అడ్డం పెడుతున్నారు. ఒక మాజీ మంత్రి, బీసీ నేత కొల్లు రవీంద్రను.. తన తల్లి వర్ధంతి కార్యక్రమం చేసుకోవడానికి కూడా వెళ్లనివ్వడం లేదు. మమ్మల్ని అడ్డుకోవడానికి మీకేం అధికారం ఉంది?" అని దేవినేని ఉమ మండిపడ్డారు. ఇదేం రాజకీయమో అర్థం కావడంలేదు. రైతుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తిస్తారా.. అధికారులను అడగడానికి వెళ్ళాలనుకున్న వారిని గృహనిర్బంధం చేస్తారా..? ఇలాంటివి గతంలో ఎన్నడూ చూడలేదని దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## చంద్రబాబుకు మద్దతుగా ఆలమూరు మండల నాయకులు నిరసన



కొత్తపేట (చైతన్యరథం): డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రం లో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు సత్యానందరావు ఆదే శాల మేరకు ఆలమూరు మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుండి విడుదల కావాలని కోరుతూ, అక్రమ అరెస్టులను నిరసిస్తూ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయటం జరిగింది. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా నాయకుడు సత్యానందరావు అధ్వర్యంలో నిరసనలు చేస్తూ, ఇంటింటికీ తిరుగుతూ బాబుతో నేను కరపత్రాలు పంచుతూ అధ్యక్షుల వారిని అక్రమంగా అరెస్టు చేసి, జైలులో నిర్బంధించిన తీరును ప్రజలకు వివరించి, వారి మద్దతు పొందడం జరుగుతుంది. కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూడా ఇదేవిధంగా బాబుతో నేను కరపత్రాల పంపిణీ జరుగుతుంది.

## బాలాజీ డోర్స్ అండ్ ప్లైవుడ్ షాప్‌లో అగ్ని ప్రమాదం

- పూర్తిగా దగ్ధమవ్వడం బాధాకరం
- పరిశీలించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ నందు బుధవారం నాడు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన శ్రీ బాలాజీ డోర్స్ అండ్ ప్లైవుడ్ షాపును స్థానిక తెదేపా నేతలతో కలసి సంఘటన స్థలాన్ని ఆ పరిసర ప్రాంతాలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరిశీలించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత రాత్రి శ్రీ బాలాజీ డోర్స్ అండ్ ప్లైవుడ్ షాప్ అగ్ని ప్రమాదానికి గురి కావడం విచారకరం. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సిఎన్సి, పెయింట్స్ మిషన్లు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి..కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. మెండే రాంబాబుకి కలిగిన ఆస్తి నష్టం ఎవరు తీర్చలేనిది. ఆ భగవంతుడు ఆయనకు మనోధైర్యాన్ని కలగజేయాలని కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

## అధికార దాహంతో చంద్రబాబు పై తప్పుడు కేసులు

- చంద్రబాబు ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్న వైసీపీ ప్రభుత్వం
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ



పెనుకొండ (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం గుట్టూరు గ్రామం నందు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గుట్టూరు గ్రామంలో బాబు తో నేను కార్యక్రమంలో భాగంగా వారపు సంత ,గ్రామంలో ఇంటిటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ బాబు మద్దతుగా 9261292612 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని సవితమ్మ తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని వైసీపీ ప్రభుత్వం అన్ని వనరులను దోచుకుని దేశంలోనే అత్యంత అవినీతి గల ప్రభుత్వముగా పేరు తెచ్చుకుందని రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలు కూడా సంతోషంగా లేరని అనేక రకమైన ఇబ్బందులతో ప్రజలు ఉన్నారని వైసీపీ రాష్ట్రాన్ని దోచుకుంటూ అన్ని విధాల పూర్తిస్థాయిలో అవినీతి చేస్తూ సామాన్య ప్రజలను సర్వనాశనం చేశారని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ సభలకు వస్తున్న జనాన్ని చూసి తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని గ్రహించిన జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేశాడని ఏ విధమైన అధారాలు లేని తప్పుడు కేసులు బనాయించి చంద్రబాబును జైల్లో బంధించడం జరిగిందని ఇది చాలా దుర్మార్గమైన చర్యని రాష్ట్రంలో ప్రజలు గాని దేశంలో ప్రజలు గాని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు చంద్రబాబుకు సంఘీభావం తెలియచేస్తున్నారు.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడం ఖాయం మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవడం ఖాయమని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, పాల్గొన్నారు.

## సాగునీరు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు మద్దతుగా నిరసన కార్యక్రమం

- కాకుమాను మండల టీడీపీ అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి
- ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బూర్ల రామాంజనేయులు

ప్రత్తిపాడు (చైతన్యరథం): కాకుమాను మండలంలోని అప్పాపురం ఛానల్ మరియు కొమ్మమూరు కెనాల్ లొ సాగునీరు, త్రాగునీరు లేక రైతులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని కాకుమాను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి అధ్వర్యంలో కాకుమాను సెంటర్లో టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బూర్ల రామాంజనేయులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. నిరసన ప్రాంతానికి విచ్చేసిన మండల తాసిల్దారు, అధికారులతో మాట్లాడుతూ త్వరగా పై అధికారులతో మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎండిపోయిన కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరగా సమస్య తీర్చకపోతే ఈ నిరసనని జిల్లా స్థాయి దాకా తీసుకెళ్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నక్కల ఆగస్టిన్ , మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, కాకుమాను గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు పూర్ణచంద్రరావు, సంఘం డైరీ మాజీ చేర్మెన్ కొల్లా విరయ్య చౌదరి , కాకుమాను మండలం తెలుగు యువత అధ్యక్షులు వణుకురి కృష్ణారెడ్డి, జంగా మాణిక్యరావు,తన్నీరు అప్పా రావు, యర్రకుల దానయ్య, నియోజకవర్గ తెలుగు యువత ఉపా ధ్యక్షుడు వేముల ప్రేమ్చంద్, రేటూరి గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నపనేని ప్రేమ్చంద్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి

- ఎమ్మిగనూరులో ఎలాంటి అభివృద్ధి చేశారని పర్యటిస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే డా బి వి జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం) : నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా బీ వి జయనాగేశ్వర రెడ్డి పత్రికా సమావేశం నిర్వహిం చి అధికార వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పత్రికాముఖంగా కొన్ని ప్రశ్నలు సంధించి దీనికి సమాధానం చెప్పి ఎమ్మిగనూరులో పర్యటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ బిడ్డను అని చెప్పి ఏదో రాయలసీమను ఉద్ధరిస్తున్నట్లు ప్రకటించు కొని రాయలసీమను న్యాయ రాజధాని చేస్తామని చెప్పి కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తున్నామని ప్రగల్భాలు పలికారని గుర్తు చేశారు. మరి హైకోర్టు ఎక్కడ జగన్మోహన్ రెడ్డి అని సూటిగా ప్రశ్నిచారు. కర్నూలు ప్రజలకు, మాకు హైకోర్టు కనబడటం లేదని కనీసం హెలికాప్టర్ లో తిరిగే మీకు, మీ మంత్రులకు, మీ ఎమ్మెల్యే లకు అయినా కనబడుతుందా ? అని ఎద్దేవా చేశారు. ఆరోజు మా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు, కర్నూలు పర్యటనలకు వచ్చినప్పుడు న్యాయ రాజధాని వస్తుంటే అడ్డు పడుతున్నారని నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలిపిన పేటీఎం బ్యాచ్ ఎక్కడ ? అని ప్రశనించారు. పక్క రాష్ట్రాలు ఒకవైపు అప్పర్ భద్ర ప్రాజెక్టు కట్టి మనకు రావాల్సిన నీటి వాటాను, మరోవైపు కృష్ణా నది నుండి మనకు రావాల్సిన నీటి వాటాను కొట్టేస్తుంటే వారికి వత్తాసు పలుకుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేస్తున్నది ఎవరు అని సూటిగా ప్రశ్నించారు. గాజు లదిన్నె ప్రాజెక్టు ఎత్తు పెంచి నీటి నిలువలను పెంచుతామని చెప్పి అసలు ఎమ్మిగనూరు నియోజక వర్గ ప్రజలకు ఎం అభివృద్ధి చేశారని ఎమ్మిగనూరులో పర్యటిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తానూ శాసన సభ్యులుగా ఉన్నపుడు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, కోడుమూరు, కర్నూలు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ద్వారా 2వేల కోట్ల రూపాయలతో మంజూరు చేయించిన ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీం) ప్రాజెక్టు పూర్తి చేశారా? ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేతలు, నిరుద్యోగులకు లబ్ది చేకూర్చాలని గతంలో మంజూరు చేసిన టెక్స్ టైల్స్ పార్కు పూర్తి చేశారా ? ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు 3 పూటలా త్రాగునీరు అందించాలి అనే లక్ష్యంతో 145 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన గాజులదిన్నె ప్రాజెక్టు నుండి పైపులైన్ పనులను పూర్తి చేశారా ? ఆడపిల్లలకు ఆపద వస్తే గన్ను కన్నా ముందు జగనన్న వస్తాడు అన్నారే ఎర్రబాడు గ్రామంలో ముస్లిం మైనారిటీ ఆడబిడ్డను అత్యంత కిరాతకంగా మానభంగం చేసి హత్య చేసి నేటికీ 3 సంవత్సరాలు అయినా ఆ కుటుంబానికి ఎలాంటి న్యాయం చేశారని ప్రశ్నించారు. దసరా సందర్భంగా ఎమ్మిగనూరులో ఎప్పుడు ఆనవాయితీగా వైడబ్ల్యూసీ ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసే అమ్మవారి మండ పాన్ని సైతం తొలగించే దుర్మార్గపు చర్యలు తీసుకో వడం ఎమ్మిగనూరులో చర్చనీయాంశంగా ఉందని పేర్కొన్నారు. జగన్ పర్యటన సాక్షాత్తు అమ్మవారికి సైతం తిప్పలు తప్పలేదని దుయ్యబట్టారు. పరిపా లించడం చేతకాక అధికార వైఫల్యాలను ఎప్పటి కప్పుడు ప్రజలలో ఎండగడుతున్న ప్రతిపక్షాలపై కక్ష కట్టి వారిపై తప్పుడు కేసులు పెట్టి వారిని జైళ్లలో పెట్టి సైకో మాదిరి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాము కానీ ఇలా పరదాలు చాటున పర్యటనలు ముగించుకునే పరదాలు ముఖ్యమంత్రిని ఎవ్వరు ఎప్పుడు చూడలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మిగనూరు లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను నల్ల జెండాలు, అధికార పార్టీ చేయాలని పనులను ప్లాకార్డుల రూపంలో తెలియజేస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలుపు తామని, తాము ముఖ్యమంత్రి పర్యటనకు వ్యతి రేకం కాదని, ఎమ్మిగనూరు, రాయలసీమకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి పర్యటన చేయాలని పేర్కొన్నారు.

## 7వ రోజు నవగ్రహ శాంతి హోమం నిర్వహించిన అడపా భరత్ బాబు

- హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం) : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి ఆరోగ్యంగా బయటికి రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులచే జగ్గంపేటలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద తొమ్మిది రోజులపాటు నవగ్రహ శాంతి హోమం నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు పీటలపై కూర్చుని హోమం నిర్వహించిన గోకవరం మండలం కామ రాజుపేట గ్రామానికి చెందిన తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు కామరాజు పేట ఎంపీటీసీ సభ్యురాలు అడపా సుహాసిని దంపతులు ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ పూజా కార్యక్రమంలో పాల్గొని భరత్ బాబు దంపతు లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లా డుతూ నవీన్ దంపతులు ప్రారంభించినటువంటి ఈ హెూమం ఆరు రోజులు పూర్తి చేసుకొని ఏడవ రోజు చేరుకుందని .. ప్రతిరోజు ఇద్దరు దంపతులతో ఈ హెూమం నిర్వహిస్తున్నారని ఈ హోమం పూజ ఫలంతో చంద్రబాబు నాయుడుకి ఆరోగ్యం గా అక్రమ కేసుల నుండి క్షేమంగా బయటకు రావాలని కోరు కుంటున్నామని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి నారా భువనేశ్వరికి సంఘీభావం తెలుపుతున్న ప్రజలపై ఆంక్షలు విధించడం చాలా సిగ్గుచేటని నెహ్రూ అన్నారు. చంద్రబాబుకి ములాకత్‌లు తగ్గించడంలో ప్రభుత్వం అభాసపాలవుతుందని నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండలం కన్వీనర్ మారిశెట్టి భద్రం, గోకవరం కన్వీనర్ మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, కామరా జుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు,జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు బత్తుల సత్తి బాబు, కోటసత్యవతి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీలోకి వైసీపీ, కాంగ్రెస్‌కు చెందిన యువజన నేతలు



కడప (చైతన్యరథం) : కడప జిల్లాకు చెందిన వైసిపి, కాంగ్రెస్‌కు చెందిన యువజన నేతలు టిడిపిలో చేరారు. కడప టిడిపి ఇంఛార్జి ఆర్.మాధవి రెడ్డి నాయకత్వములో వైఎస్సార్సీపీ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన విభాగ నాయకులు బొజ్జా తిరుమలేష్, వంశీ రెడీ, ఏటూరు లోకేష్ మొదలగురు తదితరులు టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అర్.శ్రీనివాస రెడ్డి మరియు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో వీరు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి సోమిరెడ్డి వారి మెడలో టిడిపి కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## దేవి శరన్నవరాత్రుల వేళ సెక్షన్ 144 పెట్టాల్సిన అవసరం ఏముంది..?

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్



విజయవాడ (చైతన్యరథం): దేశంలో ప్రఖ్యాతిగాంచిన దేవాలయం కనకదుర్గమ్మ కొలువుదీరిన విజయవాడ నగరం. అనేక ధార్మిక సంఘాలు, భక్తి సంఘాలు అమ్మవారి దసరా పూజా మండపాలు నిర్వహిస్తూ.. దేశ వ్యాప్తంగా ప్రతి రోజూ లక్షన్నర మంది భక్తుల దర్శించుకునే ఈ సమయంలో 50 రోజులు సెక్షన్ 144 అమలు సమాజసమా??అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో పోలీసుల ఆంక్షలు ఆశ్చర్యకరం కలిగిస్తున్నాయని, ఈ నాలుగున్నరేళ్ళలో విజయవాడలో నాలుగేళ్ళు నిర్బంధనలు, 144 సెక్షన్ నడిపారు. విజయవాడ ప్రతిష్ట , భక్తుల మనోభావాలు ప్రభుత్వానికి పోలీసులకు పట్టదా అని ఆయన ప్రశ్నించారు. ఇపుడు అప్రస్తుతంగా సెక్షన్ 144 ఎందుకు పెట్టారో కనీసం ప్రజలకి వివరంగా చెప్పాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నామని ఆయన కోరారు.

## చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలి : వర్ల కుమార్ రాజా

- జగన్ అనే రాక్షసుడితో పోరాటంలో బాబుకు దైవం అండగా ఉంది..
- అవురుపూడి టీడీపీ ఆధ్వర్యంలో కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు..



పామర్రు (చైతన్యరథం): కుట్రలు, కుతంత్రాలను నమ్ముకున్న జగన్ రెడ్డి అనే రాక్షసుడితో చేస్తున్న పోరాటంలో దైవ ఆశీస్సులు చంద్రబాబుకు పుష్కలంగా ఉన్నాయని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. అక్రమ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు క్షేమంగా బయటకు రావాల ని కోరుతూ మొవ్వ మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు వీర్ల నరేష్ కనక దుర్గమ్మకు 108 కొబ్బరికాయలతో మొక్కు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇందార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. కక్ష సాధించడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రజల్లో తిరగలేక, ప్రజాబలం లేక కుతంత్రాలకు పాల్పడుతున్నాడన్నారు. జగన్ రెడ్డి చేసే కుట్రలు, కుతంత్రాల నుండి చంద్రబాబును ఆ దైవం క్షేమంగా కాపాడు తుందని, కడిగిన ముత్యంలా బయటకొస్తారని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారుణంగా మడకశిర ప్రభుత్వాసుపత్రి

- పేదలకు ఆరోగ్యాన్ని అందించడంలో జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యం
- మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం) : మడకశిర ప్రభుత్వాసుపత్రిలో వసతులు దారుణంగా ఉన్నాయని, పేదలకు సరైన ఆరోగ్య సదుపాయాలు అందడం లేదని ఆ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండెమాల తిప్పేస్వామి విమర్శించారు. రుషి అనే ఐదేళ్ల పేద బాలుడు విష జ్వరంతో ప్రభుత్వాసుపత్రిలో చేరితే, సరైన వైద్య సౌకర్యం అందక ఆ బాలుడు మృతి చెందాడని, అతని మృత దేహాన్ని తరలిచేందుకు కనీసం అంబులెన్స్ కూడా ఇవ్వలేదని, చివరకు టూ వీలర్‌పై తీసుకెళ్లారని చెప్పారు. ఇంతటి దయనీయ పరిస్థితులకు జగన్ రెడ్డి ప్రభుత్వమే కారణమని అన్నారు. బుధవారం ఆయన మడకశిర ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. రోగులను కలిసి యోగక్షేమాలు అడిగారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ చనిపోయిన రుషి కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే గత ప్రభుత్వంలో మంజూరైన ఆసుపత్రి భవనాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి అత్యధిక తన సొంత ప్రయోజనాల కోసం తన సొంత వారికి లాభం చేకూర్చడానికి విచ్చలవిడిగా ఆర్భాటంగా108 వాహనాలు ప్రారంభిం చారు కానీ ఆ వాహనాలు ప్రచారానికే పరిమితమయ్యాయే తప్ప పేద ప్రజలకు ప్రాణాలు నిలబెట్టడంలో విఫలమయ్యాయని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కేవలం ప్రచారానికే పరిమితమైందని, పేద ప్రజలకు సరైన మందుల సదుపాయాలు కూడా లేకుండా తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా విష జ్వరాలు ప్రబలి నలుగురు చనిపోయిన కూడా ప్రభుత్వ ఆరోగ్య శాఖ వారు స్పందించకుండా సరైన వైద్య సదుపాయాలు ప్రజలకు అందించక పేద ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి పేద ప్రజలకు 108 వాహనాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంచి ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన మందుల సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణ మరియు మండల కన్వీనర్ మనోహర్, లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు. మాజీ వైస్ చైర్మన్ నాగరాజు. ఒబన్న. ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి,కోట్ల రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, క్లస్టర్ ఇంచార్జ్ కల్లుమరి సర్పంచ్ నాగరాజు,కౌన్సిలర్ ఉమా శంకర్, రవీంద్రారెడ్డి, తిమ్మరాజు, మాజీ ఎంపీపీ గోపాలప్ప, నరసేగౌడ్,మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, మల్లికార్జున, నరసింహప్ప, బద్రి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగి రమేష్ అనుచరుల బైక్ యాక్సిడెంట్



- బాధితుడికి కాగిత పరామర్శ

పెడన (చైతన్యరథం) : బంటుమల్లిలో మంత్రి రోజా పర్యటన సందర్భంగా మంత్రి జోగి రమేష్ అనుచరులు మారెయ్య అనే వ్యక్తిని బైక్ యాక్సిడెంట్ చేశారు. ఇప్పుడు మారయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన్ను పెడన నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. ఈ ఘటనపై కాగిత...కేసు ఎందుకు పెట్టలేదని పోలీసులను ప్రశ్నించారు. ఘటన గురించి వివరాలు సేకరిస్తున్నామని, వెంటనే కేసు పెడతామని పోలీసులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన మారయ్య కు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందువల్ల అతని నీ ఆదుకోవలసిన బాధ్యత ఈ జిల్లా మంత్రికి ఉందని కాగిత అన్నారు. కాగిత తో పాటు తమ్ము శీను ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఇల్లూరి లీలా కృష్ణ ,పార్టీ ప్రధాన కార్యదర్శి బోర్ర కాశి, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాదు సింగంశెట్టి శీను, వన్నెం రెడ్డి కొంద, ధూపతి రమేష్, పోలగాని వాసు, శ్రీరామ్ మూర్తి మరియు టిడిపి నాయకులు మారయ్య ను పరామర్శించారు.

# చంద్రబాబు పేరు చెబితే వణికిపోతున్న వైసీపీ ప్రభుత్వం

- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



రాజోలు (చైతన్యరథం) : చంద్రబాబు నాయుడు పేరు చెబితే వైసిపి ప్రభుత్వం వణకిపోతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో శివకోటి గ్రామం లో, మామిడిచెట్టు వారి గ్రూపు నందు బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, పాల్గొని క్లస్టర్ సెవెన్ లో 350 కుటుంబాలను సందర్శించి చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల వివరాల కరపత్రాలు ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలన చూసిన ప్రజలు ఇది అసమర్థ ప్రభుత్వం అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పరిపాలించే సత్తా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మాత్రమే అర్హత కలిగిన వ్యక్తిగా ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై అక్కసుతో అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, ప్రజలంతా చంద్రబాబు నాయుడు వైపే ఉన్నారని గ్రహించిన జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోతున్నాం అన్న బాధతో ఇటువంటి దుర్మార్గాలకు ఒడిగడుతున్నాడని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఏది ఏమైనా రేపు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం జెండా రెపరెపలాడటం ఖాయమని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు నాయుడుని ఒక భగవత్ స్వరూపంగా భావిస్తున్నారని, చంద్రబాబు జైలు నుండి నిరపరాధిగా ఎప్పుడు వస్తాడా అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని, రాబోయే ప్రభుత్వం టీడీపీనేనని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని, ఈ వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, కసుకుర్తి శ్రీలక్ష్మి, జనసేన నాయకురాలు మంగెన హైమావతి, గుబ్బల శ్రీనివాస్, చెల్లింగి సత్యనారాయణ, కేతా శ్రీనివాస్, కడలి ఏడుకొండలు, ఉంద్రు సూర్యారావు, కసుకుర్తి త్రినాథస్వామి, మెరుగుముప్పల సత్యవరప్రసాద్, చాగంటి స్వామి, బోళ్ల సతీష్, బోళ్ల వెంకటరమణ, కేసరి వెంకటేష్, అరుమిల్లి భాను సుధాకర్, జనసేన నాయకులు మేకల ఏసుబాబు, రాపాక నవరత్నం, రాపాక ఆనంద్ కుమార్, బత్తుల రవీంద్రనాథ్, కట్టా వెంకటరమణ, పితాని సూరిబాబు, బందెల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవసరం ఉంది : దొమ్మాలపాటి

మదనపల్లి (చైతన్యరథం) : మదనపల్లి మండలం కొండా మారిపల్లి పంచాయతీ నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ గారు బాబు తో మేము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అవసరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతగానో ఉందన్నారు. రాజకీయ కక్ష మరియు ఓటమి భయంతోనే చంద్రబాబు నాయుడుపై అవినీతి అభియోగం మోపి ఎటువంటి ఆధారాలు చూపకుండానే వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కుట్ర చేస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వీరాజ్ , మదనపల్లి మండల అధ్యక్షులు



దేవరింటి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి చల్లా శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జి రమణ యాదవ్, కత్తి లక్ష్మన్న, నాయకులు రవీంద్ర, జయరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు పనుల్లో నాసిరకం మెటల్ వినియోగం



- క్వారీని పరిశీలించి, అధికారులను నిలదీసిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు ( చైతన్యరథం): నియోజకవర్గం లో జరుగుతున్న 167బి నెంబర్ జాతీయ రహదారి నిర్మాణంలో నాసిరకం మెటల్ ను వినియోగిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. వలేటివారిపాలెం మండలం చుండి పంచాయతీ పరిధిలో రామలింగబోడు కొండ నుంచి మెటల్ తవ్వేందుకు బ్లాస్టింగ్ చేస్తున్నారని, దానివల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు అయ్యవారిపల్లి ప్రజలకు ఇబ్బందులు వస్తున్నా యంటూ, ఆ గ్రామస్తులు ఇటీవల నాగేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో నాగేశ్వరరావు, పార్టీ నేతలతో కలిసి బుధవారం కొండ ప్రాంతాన్ని, అక్కడ నుంచి తరలిస్తున్న కంకరను పరిశీలించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ నాసిరకం కంకరను హైవే పనుల్లో ఉపయోగిస్తున్నారని, దానివల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. గత ఏడాది నవంబరులో, ఈ ప్రాంతంలోని సర్వేనెంబర్ 214 లో.. 4.8 హెక్టార్ల స్థలాన్ని 15 సంవత్సరాల పాటు కొంతమంది మైనింగ్ శాఖ నుంచి లీజు పొందారని తెలిపారు. ఇక్కడ లభించే కంకరలో నాణ్యత లేదని, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణంలో ఉపయోగించకూడదని గతంలో ఆ శాఖ అధికారులు తేల్చి చెప్పారని నాగేశ్వరరావు అన్నారు. అలాంటిది హైవే పనులకు వినియోగిస్తున్నా, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదన్నారు. గత 20 రోజుల నుంచి ఇక్కడి మెటల్ ను హైవే పనులకు తోలుతున్నారని, కనీసం నాణ్యతను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు.

మరోవైపు రెవెన్యూ అధికారులు సిఫార్సు చేశారన్న కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా, పంచాయితీలో సాధారణ సమావేశం నిర్వహించి ఆ తీర్మానంతోనే లీజుకు అనుమతి ఇచ్చారని నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై అక్కడి నుంచే పంచాయతీ కార్యదర్శి, అధికార పార్టీ సర్పంచ్ తో నాగేశ్వరావు ఫోన్లో మాట్లాడారు. నియోజకవర్గస్థాయి అధికార పార్టీ నేతల ఒత్తిడితోనే లీజు ఇచ్చినట్టు అర్థమవుతుందని, అలా చేయడంలో ఆంతర్యం ఏమిటని సర్పంచ్ ను గట్టిగా ప్రశ్నించారు. ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా పంచాయతీ నుంచి అనుమతి ఎలా ఇచ్చారని నిలదీశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని, లేకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవుల నరేష్, నాయకులు చెరువుపల్లి మాల్యాద్రి, వలేటి నరసింహం వలేటి నరసింహం, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, కామినేని వీరయ్య, కామినేని అశోక్ కూడలి భాస్కర్, కామినేని రఘు, మన్నం మాధవ, సుబ్బారెడ్డి, గొర్రెపాటి మాధవ, మోహన్, చుంచు శీను, బొక్కమంతల మాల్యాద్రి, మానికొండ కొండయ్య, సుబ్బానాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## శవ రాజకీయాలు చేయడంలో జగన్ రెడ్డి సిద్ధహస్తుడు....లుక్కా



ఎన్టీఆర్‌జిల్లా (చైతన్యరథం): పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ భువనేశ్వరిపై, లోకేష్ పై డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అధికారం మదంతో కళ్ళు నెత్తికెక్కి నారాయణస్వామి మాట్లాడుతున్నాడు అన్నారు. జగన్ రెడ్డి తన తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి అవ్వడానికి సంతకాలు సేకరించడం వెన్నుపోటు అంటారని, జైల్లో చిప్పకూడు తింటున్నప్పుడు తల్లిని, చెల్లిని ప్రచారానికి వాడుకుని, ముఖ్యమంత్రి అవ్వగానే మెడ పట్టుకుని రాష్ట్రం నుండి తరిమియం వెన్నుపోటు అంటారని, సొంత బాబాయ్‌ని హత్య చేయించి హంతకులను పక్కన పెట్టుకొని, వారిని కాపాడుకుంటూ తిరగడాన్ని వెన్నుపోటు అంటారని, వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్‌ని వెన్నుపోటు అని ఆవు కథ చెబుతారు, ఆ మాట చెప్పడానికి మీకు విసుగు లేకపోయినా, వినటానికి ప్రజలకు విసుగెత్తిందన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన జగన్ రెడ్డి, ఈ నాలుగున్నర సంవత్సరాలలో కొన్ని వందలసార్లు మాట తప్పి మడమతిపాడు అన్నారు. ఒకపక్క భర్తను అక్రమ కేసులో ఇరికించారని భువనేశ్వరి బాధపడుతుంటే, మానవత్వం కూడా లేకుండా పశువుల్లా వైసీపీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.మీ నాయకుడు జగన్ రెడ్డికి జైలు జీవితం అలవాటు పడింది!జైలు పై తిరుగుతున్న జైలు పక్షి జగన్ రెడ్డి! దేశంలోనే అత్యంత ధనవంతుల ముఖ్య మంత్రులు మొదటి స్థానంలో జగన్ రెడ్డి ఉన్నాడన్న విషయాన్ని వైసీపీ నాయకులు మర్చిపోవద్దు అన్నారు. అంటే ఏ స్థాయిలో అవినీతిపరుడు జగన్ రెడ్డి వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. రాజమండ్రిలో ఉన్న భువనేశ్వరిని పరామర్శించడానికి వెళ్తున్న ప్రజలను,టీడీపీ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం, నిర్బంధించడం దుర్మార్గపు చర్య అన్నారు. స్థాయిని మించి మొరిగే వైసీపీ కుక్కలకు రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.

## ఎం ఎస్ బేగ్ సారథ్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం

విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్,రిమాండ్ చేయడంపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని ఆదేశాల మేరకు ఎం ఎస్ బేగ్ సారథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి యూనిట్ పరిధిలో ప్రతి ఇంటికి తిరిగి 'బాబుతో నేను' అనే కార్యక్రమం ద్వారా బాబు అక్రమ అరెస్ట్‌ను వివరిస్తూ, మినీమ్యానిఫెస్టో లోని పథకాలను వివరించే కార్యక్రమం 53 డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి తిరువాయిపాటి మాధవసుధనరావు, క్లస్టర్ ఇంచార్జ్ బూర కనకరావు ఆధ్వర్యంలో 53వ డివిజన్ కోమల్ విలాస్ సెంటర్ నుండి ప్రారంభించారు. ఎం ఎస్ బేగ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టడానికి ప్రజల సొమ్మును దుర్వినియోగ పరుస్తున్నారు. కేసులో పస లేకపోయినా, లాయర్లకు కోట్లు ఖర్చుపెట్టి వాదనలపై వాదనలు వినిపిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి తన నోరు అదుపులో పెట్టుకోవాలని, నోటికి వచ్చినట్టు మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తీవ్రంగా హెచ్చరించారు. ఆధారాలు లేకుండా బురద జల్లి 39 రోజులుగా చంద్రబాబుని జైల్లో నిర్బంధించారని ముఖ్యంగా ఈ ప్రభుత్వం టీడీపీ నాయకులు పరామర్శకి వెళ్తానంటే ఎన్నో అవరోధాలు సృష్టించి నిర్బంధం చేశారన్నారు.



## కొల్లు రవీంద్ర, దేవినేని ఉమాల అక్రమ అరెస్టులను ఖండించిన టీడీపీ బీసీ సెల్..



అనంతపురం (చైతన్యరథం): మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయడాన్ని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపైన అక్రమ కేసులను పెట్టి, రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టడం మాజీ ముఖ్యమంత్రి ఆరోగ్యంపై అశ్రద్ధ చూపడం, వ్యవస్థలను మేనేజ చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులను మానసిక ధైర్యాన్ని దెబ్బతీయాలని వైకాపా ప్రయత్నిస్తోందని తెలిపారు. చంద్రబాబుపై అభిమానంతో ఆగిన ప్రతి గుండెను, వారి కుటుంబ సభ్యులకు నారా భువనేశ్వరి స్వయాన ప్రతి ఇంటికి వెళ్లి పరామర్శిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ ర్యాలీలను నిర్వహించాలని పిలుపునిస్తే, రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రని అరెస్టు చేసి, తన తల్లిని వర్ధంతి రోజున సంస్మరణ చేసుకో వాలని తెలిపినప్పటికీ, అవకాశం కల్పించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గం, నియంతృత్వం, కక్షపూరితము బహిర్గతమవుతుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జిల్లా ఉపాధ్యక్షులు కనుమ చౌడయ్య, టీఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాల నాగేంద్ర, కురుబ సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ నారాయ

# వచ్చే ఎన్నికల్లో జగన్ కు సరైన బుద్ధిచెప్పాలి

- 6వ డివిజన్లో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రజల జీవనోపాధిని దెబ్బకొట్టటమే కాకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి వచ్చే ఎన్నికల్లో జగన్కు సరైన బుద్ధిచెప్పాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ నిమ్మతోట సెంటర్ కొండ ప్రాంతంలో బుధవారం ఉదయం బాబుతో నేను కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై వైఎస్. జగన్మోహన్రెడ్డి అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాల గురించి, 14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన నారా చంద్రబాబు నాయుడిపై కక్షతో ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తూ జైలులో పెట్టిన విధానాలను కరపత్రాల రూపంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసి 40 రోజులు అవుతున్నా సీఐడీ అధికారులు చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడ్డారని ఒక్క సాక్ష్యం కూడా కోర్టుకు సమర్పించలేకపోయారన్నారు. ఎన్ఐఆర్ పేరు లేకుండానే నారా చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసి 40 రోజులుగా రాజమండ్రి జైలులో ఉంచారని అన్నారు. చంద్రబాబు నాయుడు నిజాయితీ గురించి రాష్ట్ర ప్రజలకు తెల్పునని అన్నారు. వైఎస్సార్సీపీ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిందని దానిని కప్పిపుచ్చుకోడానికి చంద్రబాబునాయుడికి అవినీతిని అంటగడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఖజానా కూడా ఖాళీ అయ్యిందని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్దారులకు ఫించను సొమ్ములు కూడా సకాలంలో ఇవ్వలేని దుస్థితిలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. పాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న 14 సంవత్సరాల కాలంలో ఇప్పుడున్న పరిస్థితి ఏనాడు చంద్రబాబునాయుడి పాలనలో రాలేదనిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ఉండి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

**రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన "గద్దె"**

6వ డివిజన్ పరిధిలోని నిమ్మతోట సెంటర్ లోని కొండపై ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిలోని ఎలక్ట్రిక్ సామాన్లు ఇంటి సామాన్లు అన్నీ పూర్తిగా కాలిపోవడం ద్వారా నష్టపోయిన టీడీపీ కార్యకర్త పడాల ఏసుకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధుల నుంచి రూ.50 వేల రూపాయాలను అంద చేశారు. వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ సరఫరా వ్యవస్థను ప్రవేటు పరం చేయడం వల్ల తరచూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పేదల కష్టాలు తెలిసిన టీడీపీ నాయకులు పేదలకు అండగా ఉంటారన్నారు. అందులో భాగంగా తన వంతుగా పడాల ఏసుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందచేస్తున్నానని ఎమ్మెల్యే గద్దె రామోహన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పడాల గంగాధర్, మజ్జి రామినాయుడు, ఈశ్వర్ పేరేపి, మొకర రామారావు, పఠాన్ మధార్ఫీ, సగరపు అప్పారావు, ఉప్పు శివకాంత్ ఉన్నారు.

# రాజమండ్రి ఏమైనా పాకిస్తాన్ లో ఉందా..?

- నారా భువనేశ్వరిని కలవడానికి.. ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు
- టీడీపి నాయకులకు నోటీసులు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏంటి
- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



రాప్తాడు (చైతన్యరథం): రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ లో ఉందా లేక పాకిస్థాన్ లో ఉందా అని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రభుత్వాన్ని నిలదీశారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నారా భువనేశ్వరి రాజమండ్రిలో ఉంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెను కలిసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు రాజమండ్రికి వెళ్లకూడదంటూ రాప్తాడు నియోజకవర్గంలోని పలువురు నాయకులకు నోటీసులు ఇవ్వడంపై పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు తర్వాత నిరసనలు తెలియజేస్తుంటే అడ్డుకున్నారని.. మాతో పాటు చాలామంది కార్యకర్తలు నాయకులపై కేసులు కూడా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపితే మీకున్న అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. టిడిపి నాయకులు రాజమండ్రి వెళ్లకూడదని చెప్పడానికి అదేమైనా పాకిస్తాన్ లో ఉందా అని నిలదీశారు. వైసీపీ పెద్దలు చెప్పినట్టుగా పోలీసులు అప్రజాస్వామ్యకంగా నడుచుకుంటున్నారని కొంచమైనా వారు తమ విధుల గురించి ఆలోచించుకోవాలని సూచించారు. రాజమండ్రిలో మా పార్టీ నాయకులు ఏమైనా గొడవలు చేశారా లేక నారా భువనేశ్వరిని కలవకూడదని చెప్పడానికి ఏదైనా ఒక కారణం చెప్పాలని సునీత డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టు తరువాత టిడిపి నేతలంతా తల్లడిల్లి పోతున్నారని ఈ క్రమంలో భువనేశ్వరి గారిని కలిసి పార్టీ వెంట ఉంటామని చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీలో ఉన్న ఐక్యత, పట్టుదల చూసి భయంతోనే వైసిపి ప్రభుత్వం ఇలా పోలీసులు ద్వారా నోటీసులు ఇప్పిస్తోందని విమర్శించారు.

# అంగన్వాడి కేంద్రాలు సందర్శించిన టీడీపీ అంగన్వాడీ రాష్ట్ర నాయకురాళ్ళు

- పిల్లలు కు పెట్టే ఆహారపదార్థాల్లో నాణ్యత ప్రమాదంలో పాటించండి

కొత్తపల్లి (చైతన్యరథం) : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పులమతి సడ్లపల్లి కోడిపల్లి కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రాలను మహిళా నాయకురాలు సంద ర్శించారు. నాసిరకం ఆహార పదార్థాలు పురుగులుతో కూడిన పాలు అందిస్తున్నారని ప్రచార మాధ్యమాలలో వస్తున్న వార్తలు ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పరిమళ రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మిలు బుధవారం నాడు లేపాక్షి మండలంలోని పులమతి సడ్లపల్లి కొత్తపల్లి అంగన్వాడి కేంద్రాలను వారు సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లను సూపర్వైజర్లను విషయం అడిగి తెలుసుకుని పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు వాటి వివరాలు పై ఆరా తీశారు. అదే సందర్భంలో ఇక్కడికి విచ్చేసిన అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీ కుమారి సిడిపీవో రెడ్డి రమణమ్మ లతో అంగన్వాడీ కేంద్రాలు లో జరుగుతున్న అవకతవకలను నాసిరకం ఆహార పదార్థాలు అందిస్తూ పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు .పిల్లలకు అందించే అహారాలపై నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పిల్లలకు అహార పదార్థాల్లో మరోసారి ఇలాంటి వ్యర్థ, నాణ్యత లేనివి అందిస్తే ప్రజలతో కలిసి తాము అంగన్వాడీ కేంద్రాల వద్ద నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపరవైజర్లు జయమ్మ శాంతమ్మ అనిత అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## చంద్రబాబు ఆరోగ్య సమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలి



- బాబుతో నేను సైతం అంటున్న.. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో బాబుతో మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో గ్రామదేవత సత్తెమ్మకు పూజల నిర్వహించి నూట ఒక్క టెంకాయలు కొట్టి చంద్రబాబు తొందరగా జైలు నుంచి బయటకు రావాలని సత్తెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదని కుట్రపూరితంగానే చంద్రబాబుని స్కిల్స్ స్కామ్ పేరిట అరెస్టు చేశారని ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి చంద్రబాబుకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైసిపి ప్రభుత్వం చంద్రబాబు ఆత్మవిశ్వాసం మనోధైర్యాన్ని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే ఇలాంటి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నారని.మాజీ ముఖ్యమంత్రికి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వమే అందించాలి. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని కుట్రలకు నాంది పలుకుతుంటే, సకల శాఖల మంత్రేమో వాటిని అమలుచేయడంపై దృష్టి పెడుతున్నాడు. వారిద్దరి మాటలు చేతలు చూస్తుంటే, వారు పూర్తిగా తాము ఉన్న స్థానాలు, వాటి తాలూకా బాధ్యతల్ని పూర్తిగా విస్మరించారని అర్థమవుతోంది. తమ కుట్రలకోసం రాజ్యాంగ వ్యవస్థలనే వినియోగించుకునే స్థాయికి వారు దిగజారారు .ఒక్క ఛాన్స్ పేరిట అధికారం చేపట్టి రాష్ట్ర ప్రజలని రక్తపింజరి ఏ విధంగా రక్తాన్ని పీల్చి తాగుతాదో అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నాడని...రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి చెందిన ప్రజలు కానీ ఉద్యోగస్తులు గాని నిరుద్యోగులు గాని ఆనందంగా లేరు అని. ఇప్పటికే పథకాల పేరుతో రాష్ట్రం అప్పుల కోటిలో కూరుకుపోయిందని. అంతేకాకుండా ప్రజలకు ఎంతో ఉపయోగపడే పెట్రోల్ డీజిల్ కరెంట్ గ్యాస్ నూనె ఉప్పు పప్పు నిత్యవసర సరుకులు రేట్లు పెంచేసాడని. మరొక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయి ఊర్లు వదిలి పక్క రాష్ట్రాలకు వెళ్లి కూలీ పని చేసుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. కబ్జాలు దోపిడీలు మానభంగాలు పెరిగిపోయి. ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తారని. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని టీడీపీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోకపోతే భావితరాల భవిష్యత్తు అధోగతి పాలవుతుందని. ఇవాళ దేశ విదేశాల్లో మన తెలుగు ప్రజలు సాఫ్ట్వేర్ రంగాల్లో రాణిస్తున్నారు అంటే అది చంద్రబాబు ఘనతనని. అనంతపురానికి సైతం క్రియ పరిశ్రమలు తెచ్చి మన ప్రాంతంలో ఎన్నో వేలమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారు అంటే అదే చంద్రబాబు ముందు చూపు అని. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఇలాంటి పరిశ్రమలు భవిష్యత్తులో మనం ఎన్నో చూస్తామని భావితరాల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది కనుక ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఆదానీ బొగ్గు దిగుమతుల వల్ల పెరిగిన విద్యుత్ ధరలు

## - రాహుల్ గాంధీ తాజా ఆరోపణలు

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ పై మళ్లీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. బొగ్గు దిగుమతుల్లో ఓవర్ ఇన్వాయిసింగ్ వల్ల విద్యుత్ ధరలు అమాంతం పెరిగిపోయాయని, ఈ ప్రక్రియలో రూ.12,000 కోట్ల ప్రజాధనాన్ని అదానీ గ్రూప్ లూటీ చేసిందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి తక్షణం దర్యాప్తునకు ఆదేశించి మిస్టర్ క్లీన్ అనిపించుకోవాలని, తమ విశ్వసనీయతను నిరూపించుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. బుధవారంనాడిక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో అయన మాట్లాడుతూ ఈ సంచలన ఆరోపణలు చేశారు. "ఈ అంశంపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు? నేను కేవలం ప్రధానికి సాయపడుతున్నాను. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించి తమ విశ్వసనీయతను నిరూపించుకోవాలని కోరుతున్నాను" అని రాహుల్ అన్నారు. ఇందుకు ఆధారంగా 'ఫైనాన్సియల్ టైమ్స్' ఇటీవల రాసిన ఓ వార్తా కథనాన్ని మీడియాకు చూపించారు. మార్కెట్ వాల్యూ కంటే ఎక్కువ ధరకు బిలియన్ డాలర్ల బొగ్గును అదానీ గ్రూప్ దిగుమతి చేసుకున్నట్టు కనిపిస్తోందంటూ ఆ కథనం పేర్కొంది. అద్వానీ ఓవర్ ఇన్వాయిస్డ్ బొగ్గు దిగుమతుల వల్ల రూ.12,000 కోట్ల మేరకు ప్రజల జేబులు గుల్లయ్యాయని అన్నారు. ఇండోనేసియా నుంచి అదానీ బొగ్గు కొనుగోలు చేశారని, అది ఇండియాకు చేరే సరికి ధర రెట్టింపయిందని నివేదికను ఉటంకిస్తూ రాహుల్ ఆరోపించారు. బొగ్గు ఓవర్ ఇన్వాయిసింగ్ వల్ల దేశంలోని విద్యుత్ రేట్లపై



ఆ ప్రభావం పడిందని, దీంతో వినియోగదారులు హెచ్చు విద్యుత్ ధరలు చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఇది ప్రత్యక్ష దోపిడీ అని, ప్రపంచంలో ఏ ప్రభుత్వమైన దీనిపై చర్యలు తీసుకుంటుందని, కానీ ఇండియాలో మాత్రం ఎలాంటి చర్యలు లేవని ఆయన తప్పుపట్టారు. 'అదానీకి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తోంది. ఆయన వెనుక ఏ శక్తి ఉందో అందరికీ తెలుసు" అని రాహుల్ విమర్శలు గుప్పించారు. స్టాక్ ప్రైజ్ మానిప్యులేషన్‌కు పాల్పడుతున్నారంటూ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసినప్పుడు కూడా తాను ప్రశ్నించానని చెప్పారు. కాగా, హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను అప్పట్లో అదానీ గ్రూప్ ఖండించింది. ఎలాంటి తప్పిదాలకు తాము పాల్పడలేదని ప్రకటించింది. అయితే, రాహుల్ గాంధీ చేసిన తాజా అరోపణలపై మాత్రం ఇంకా అదానీ గ్రూప్ స్పందించలేదు.

# ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు గౌరవ డాక్టరేట్



బెంగళూరు : ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మంగళవారం బెంగ ళూరు విశ్వవిద్యాలయం తనకు ప్రదానం చేసిన తన గౌరవ డాక్టరేట్‌ను ఇటీవల ప్రయోగించిన చంద్రయాన్-3 మరియు ఆదిత్య-ఎల్1 మిషన్లలో పాల్గొన్న సభ్యులకు అంకితం చేశారు. విశ్వవిద్యా లయం యొక్క 58వ వార్షిక స్నాత కోత్సవానికి భౌతికంగా హాజరు కాలేనందున ఆయన పంపిన వీడియో సందేశంలో, ఇస్రో చీఫ్, శాస్త్రవేత్తలకు ఆప్యాయత సూచికగా డిగ్రీని అంగీకరిస్తున్నట్లు తెలిపారు. చంద్ర, సౌర మిషన్ల ద్వారా ఇస్రో భారతదేశం గర్వపడేలా చేసిందన్నారు. "భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో ఇంతటి అద్భుత కృషి చేసిన ప్రతి శాస్త్రవేత్త మరియు ఇంజనీర్‌తో పాటు సాంకేతిక నిపుణులు, కార్మికుల పట్ల వారి ప్రేమ మరియు ఆప్యాయతకు చిహ్నంగా బెంగళూరు విశ్వవిద్యాలయం నాకు ప్రదానం చేసిన డిగ్రీని అంగీకరిస్తాను. ఇటీవలి కాలంలో చంద్రయాన్‌తో పాటు ఆదిత్య-ఎల్1 వంటి మిషన్‌ల ద్వారా భారతదేశం గర్విస్తోంది, "అని కాన్వొకేషన్ వేడుకలో ప్లే చేసిన తన వీడియో సందేశంలో ఆయన అన్నారు. అంతరిక్ష సాంకేతికత ప్రయోజనాలను సామాన్యులకు అందించడంపై అంతరిక్ష సంస్థ ఎప్పుడూ దృష్టి సారిస్తుందని సోమనాథ్ అన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మంటలు..

- నాలుగో అంతస్తు నుండి దూకేశాడు...!



బెంగళూరు: బెంగళూరు లోని కోరమంగళ్ ప్రాంతంలో ఉన్న ఒక కమర్షియల్ బిల్డింగ్ పైఅంతస్తులో బుధవారంనాడు భారీ అగ్నిప్రమాదం చెలరేగింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో 6 అగ్నిమాపక శకటలు హుటాహుటిన అక్కడకి చేరుకున్నాయి. మంటల్లో చిక్కుకున్న ఒక యువకుడు నాలుగో అంతస్తు నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కిందకు దూకడం వీడియోలో రికార్డయింది. సంఘటన వివరాల ప్రకారం, బిల్లింద్ నాలుగో అంతస్తులో 'మడ్ పైప్ కేఫ్' పేరుతో హుక్కా బర్ అండ్ పబ్ ఉంది. అక్కడి వంటగదిలో సిలెండర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. మధ్యాహ్నం 11.45 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. చాలామటుకు మంటలను అదుపు చేసినట్టు పోలీసులు తెలిపారు. మంటల్లో చిక్కుకున్న ఒక యువకుడు ప్రాణాలు కాపాడుకునేందుకు నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకినట్టు చెప్పారు. ప్రస్తుతం అతను ప్రాణాలతో బయటపడ్డాడని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు కూడా గాయపడ్డారు.

## శబరిమల వెళ్తున్న బస్సు బోల్తా..

- 17 మంది భక్తులకు గాయాలు



తిరువనంతపురం: శబరిమల వెళ్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 17 మంది అయ్యప్ప భక్తులు గాయపడ్డారు. కేరళలో ఈ సంఘటన జరిగింది. కర్ణాటకకు చెందిన 43 మంది భక్తులు కేరళలోని శబరిమలకు బస్సులో బయలు దేరారు. బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో కొట్టాయంలోని ఎరుమేలి ప్రాంతంలో ఆ బస్సు బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో 17 మంది అయ్యప్ప భక్తులు గాయపడ్డారు. 15 మందిని కంజిరపల్లి ఆసుపత్రికి, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని కొట్టాయం మెడికల్ కాలేజీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న భక్తుల కుటుంబాలు ఆందోళన చెందాయి. కాగా, సోమవారం కేరళలోని కోజికోడ్ జిల్లా చెవాయూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. రెండు ప్రైవేట్ బస్సుల మధ్య ద్విచక్ర వాహనం ఇరుక్కుని నలిగిపోయింది. దానిపై ప్రయాణించిన భార్యాభర్తలు మరణించారు. ప్రైవేట్ బస్సు వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టడంతో ఈ సంఘటన జరిగింది.

# రాహుల్ గాంధీ నిరాక్షరాస్యుడు

## - హిమంత సెటైర్లు



గౌహతి: ఇటీవల కుటుంబ రాజకీయాలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల మీద తాజాగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. రాజకీయాలపై అవగాహన లేని నిరక్షరాస్యుడు రాహుల్ అని, అతడో చిన్న పిల్లవాడు అని సెటైర్లు వేశారు. బీజేపీలోని రాజకీయ నేతల కుమారులు సైతం ఉన్నత పదవుల్లో ఉన్నారని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు గాను హిమంత ఆ విధంగా కౌంటర్ వేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలు అర్థపర్థం లేనివంటూ అయన కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీలో కుటుంబ రాజకీయాలు కొనసాగుతున్నాయని బీజేపీ నేతలు ఒకటే మోత మోగిస్తున్న తరుణంలో.. వారికి రాహుల్ గాంధీ మిజోరాం ఎన్నికల ప్రచారంలో చురకలంటించారు. "అమిత్ షా తనయుడు ఏం చేస్తున్నాడో తెలీదా? అయన భారత క్రికెట్‌ను ముందుకు నడుపుతున్నాడని నేను విన్నాను. అలాగే రాజ్‌నాథ్ సింగ్ కొడుకు ఏం చేస్తున్నాడు? మా మీద కుటుంబ రాజకీయాల వ్యాఖ్యలు చేసే ముందు.. తమ పిల్లలు ఏం చేస్తున్నారో బీజేపీ నేతలు తమని తామే ప్రశ్నించుకోవాలి. బీజేపీ నేతల్లోని చాలామంది పిల్లలు కూడా రాజభోగాలు అనుభవిస్తున్నవారే" అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. కాగా.. అమిత్ షా కుమారుడు జై షా బీసీసీఐ కార్యదర్శిగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉండగా.. రాజ్‌నాథ్ సింగ్ కుమారుడు ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

**రాహుల్ వ్యాఖ్యలపై హిమంత రియాక్షన్**

"అసలు కుటుంబ రాజకీయాల్లోకి అమిత్ షా తనయుడు ఎలా వచ్చాడు? ఆయన బీజేపీలోనే లేరు. కానీ.. రాహుల్ కుటుంబం మొత్తం రాజకీయాల్లోనే ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) బీజేపీకి చెందిన వింగ్ అని రాహుల్ భావిస్తున్నారు. అతని గురించి నన్ను అడగొద్దు. అతడు నిరక్షరాస్యుడైన చిన్న పిల్లవాడు. ఇక యూపీలో కేవలం ఎమ్మెల్యేగా ఉన్న రాజ్‌నాథ్ సింగ్ కుమారుడిని ప్రియాంక గాంధీ (కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి)తో పోల్చగలరా? ఆయన బీజేపీని నియంత్రిస్తారా?" అంటూ రాహుల్ వ్యాఖ్యలకు హిమంత సమాధానం ఇచ్చారు. రాహుల్‌కు రాజకీయాలపై అవగాహన లేదని, కుటుంబ రాజకీయాలకు తాను మూలమని గుర్తించడం లేదన్నారు. తల్లి, తండ్రి, తాత, సోదరి, సోదరుడు.. ఇలా రాహుల్ కుటుంబం మొత్తం రాజకీయాల్లోనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తాన్నే రాహుల్ కుటుంబం నియంత్రిస్తుందని.. అలాంటి పార్టీని ఆయన బీజేపీతో ఎలా సరిపోల్చి చూస్తారని హిమంత బిశ్వ శర్మ ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమైనవని.. ఆయనకు రాజకీయాలపై అవగాహన లేకపోవడం వల్లే బీజేపీతో కాంగ్రెస్‌ని పోల్చి చూస్తున్నారని, బీజేపీలో కుటుంబ రాజకీయాలనేవే లేవని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ కొత్త వారికి అవకాశాలు ఇవ్వాలని, ఆపై కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడాలని హితవు పలికారు.

## ఎస్పీ నేత అజాంఖాన్‌తోపాటు కుటుంబ సభ్యులుకు ఏడేళ్ల జైలు శిక్ష



రాంపూర్: నకిలీ బర్త్ సర్టిఫికెట్ కేసులో సమాజ్‌వాదీ పార్టీ నేత అజాం ఖాన్‌కు ఉత్తర ప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో అజాంఖాన్, ఆయన భార్య తాంజీమ్ ఫాతిమా, కుమారుడు అబ్దుల్లా అజమ్‌లను దోషిగా కోర్టు నిర్ధారించింది. వీరికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష, రూ.15,000 జరిమానా విధించింది. ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు మేజిస్ట్రేట్ శోభిత్ బన్సార్ ఈ తీర్పు వెలువరించారు. రాంపూర్‌లోని గంజ్ పోలీస్ స్టేషన్‌లో 2019 జనవరి 3న బీజేపీ ఎమ్మెల్యే ఆకాష్ సక్సేనా ఈ కేసు వేశారు. అజాంఖాన్, ఆయన భార్య కలిసి తమ కుమారుడి కోసం లక్నో నుంచి ఒకటి, రాంపూర్ నుంచి మరొకటి నకిలీ బర్త్ సర్టిఫికెట్ తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. రాంపూర్ మున్సిపాలిటీ జారీ చేసిన సర్టిఫికెట్‌లో అబ్దుల్లా అజమ్ 1993 జనవరి 1న పుట్టినట్టు ఉండగా, లక్నో నుంచి తీసుకున్న సర్టిఫికెట్‌లో 1990, సెప్టెంబర్ 30న పుట్టినట్టు ఉందని చార్జిషీటులో పేర్కొన్నారు.

కాగా, కోర్టు తీర్పు వెలువడగానే అజాంఖాన్, ఆయన భార్య, కుమారుడిని జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకుని నేరుగా జైలుకు తరలించినట్టు ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది అరుణ్ ప్రకాష్ సక్సేనా తెలిపారు.

## చక్కెర ఎగుమతులపై ఆంక్షలను పొడిగించిన ఇండియా



న్యూఢిల్లీ: చక్కెర ఎగుమతులపై విధించిన ఆంక్షలను అక్టోబర్ 31వ తర్వాత కూడా పొడిగిస్తూ భారతదేశం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ బుధవారంనాడు ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. రా షుగర్, వైట్ షుగర్, రిఫైన్డ్ షుగర్, ఆర్గానిక్ షుగర్‌ల ఎగుమతులపై ఈ ఆంక్షలు అమల్లో ఉన్నాయి. అయితే, గత ఏడాది ప్రకటించిన కన్సెషన్, టీఆర్‌క్యూ కోటా కింద ఈయూ, యూఎస్‌లకు ఈ ఆంక్షలు వర్తించవని తెలిపింది.

దేశీయంగా చక్కెర ధరలు నిలకడగా ఉండేందుకు భారత ప్రభుత్వం చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించింది. తొలుత 2022 జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకూ ఈ ఆంక్షలు విధించింది. అయితే ఆ తర్వాత ఈ గడువును 2023 అక్టోబర్ 31 వరకూ పొడిగించింది. టారిఫ్ రేట్ కోటా అనేది తక్కువ పన్నులతో ఎగుమతులకు ఉద్దేశించినది. అయితే ఆ లిమిట్ దాటితే అదనపు షిప్‌మెంట్స్‌కు హెచ్చు టారిఫ్ అమలు చేస్తుంటారు.

# గాజా ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మారణహోమం.. 500 మంది మృతి



గాజాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడులు మారణహోమాన్ని సృష్టించింది. మంగళవారం ఇజ్రాయెల్ దాడిలో సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆస్పత్రిపై జరిపిన భారీ వైమానిక దాడిలో 500 మంది పాలస్తీనియన్లు మరణించారు. పలువురు గాయపడ్డారు. పాలస్తీనా అథారిటీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సులు, ఇతర వాహనాల్లో మరో ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి.

ఈ మారణ హోమాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. కానీ ఇజ్రాయెల్ ఈ దాడిని అధికారికంగా ధ్రువీకరించ లేదు. ఆస్పత్రిపై దాడి చేసింది తమ బలగాలేనా? కాదా అనే విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. గాజాలో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి అత్యంత రక్తపాత సంఘటనగా పాలస్తీనా పేర్కొంది. యూఎస్ ప్రెసిడెంట్ జో బిడెన్ ఇజ్రాయెల్‌ను సందర్శించిన తర్వాత ఈ వైమానిక దాడి జరిగిందని ఆరోపించింది. ఈ దారుణ ఘటనపై పాలస్తీనా అధ్యక్షుడు మొహమ్మద్ అబ్బాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు. దాడికి ముందు ఆ ఆస్పత్రిలో మూడువేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది.

రఫాలో 27 మంది, ఖాన్ యూనిస్‌లో 30 మంది మృతి చెందారని గాజా ఆరోగ్య శాఖ మాజీ మంత్రి బసీమ్ నయీం చెప్పారు. గాజాలోని హమాస్ ప్రభుత్వంలోని ఆసుపత్రిలో ఊచకోత కోశారని ఆరోగ్య మంత్రి మై అల్కైలా ఆరోపించారు. ఈ దాడికి ఇజ్రాయెల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు. అత్యంత అమానవీయంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిందని విమర్శించారు. దీనికి ప్రతీకారాన్ని తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనను వార్ క్రైమ్‌గా అభివర్ణించారు. ఈ దాడిలో 500 మంది మరణించారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఇజ్రాయెల్ 11 రోజుల బాంబు దాడిలో 3,000 మంది మరణించారని గాజాలోని ఆరోగ్య అధికారులు చెప్పారు.



ఉత్తర గాజాను విడిచిపెట్టి, తక్షణమే దక్షిణ గాజాకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం పాలస్తీనియన్లను ఆదేశించింది. అయితే మంగళవారం అక్కడ కూడా భారీ స్థాయిలో వైమానిక దాడులు చేసింది. భారీగా రాకెట్లు ప్రయోగించింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ప్రజలు మరణించారు. దక్షిణ గాజాలోని రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఆసుపత్రిపై జరిపిన దాడిలో ఆస్పత్రి పరిసరాలన్నీ భయానకంగా మారిపోయాయి. ఆస్పత్రిలోని హాళ్లు దగ్ధమయ్యాయి. రోగుల శరీరభాగాలు ఛిద్రమై చెల్లాచెదురుగా పడిన దృశ్యాలు మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దక్షిణ గాజాపై దాడులు చేయడంపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. హమాస్ స్థావరాలను, మిలిటెంట్ల మౌలిక సదుపాయాలను, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడానికే దక్షిణ గాజాపై రాకెట్లు దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ రిచర్డ్ హెచ్ట్ చెప్పారు. హమాస్ కదలికలు ఎక్కడ కనిపించినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## గాజా హాస్పిటల్ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



గాజాలోని హాస్పిటల్‌పై జరిగిన దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయేల్, హమాస్‌కి జరుగుతున్న ఈ యుద్ధం కారణంగా సాధారణ పౌరులు నలిగిపోవడం బాధాకరమని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.




## పాక్‌లో ఇంధన కొరతతో 48 విమానాల రద్దు



పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాక్ ప్రభుత్వ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్లైన్స్ మంగళ, బుధ వారాల్లో ఏకంగా 48 విమాన సర్వీసులను రద్దుచేసింది. ఇంధన నిల్వల కొరత కారణంగా మంగళవారం 24 విమాన సర్వీసులను, బుధవారం 24 (16 అంతర్జాతీయ, 8 దేశీయ) విమాన సర్వీసులను రద్దు చేసింది. రద్దయిన సర్వీసుల్లోని ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానాల్లో గమ్యస్థానాలకు పంపేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది.

విమాన సర్వీసుల నిర్వహణ కోసం ప్రతిరోజూ 100 మిలియన్ పాకిస్థానీ రూపాయల విలువైన ఇంధనాన్ని పాక్ స్టేట్ ఆయిల్ సంస్థ నుంచి పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్లైన్స్ కొనేది. అయితే అడ్వాన్స్ చెల్లించేందుకు పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్లైన్స్ వద్ద ఫండ్స్ లేకపోవడంతో.. ఇంధన సప్లైకి పాక్ స్టేట్ ఆయిల్ లేదు అని చెప్పింది.

## ఫ్రాన్స్‌లో బాంబు బెదిరింపుతో 6 విమానాశ్రయాలు ఖాళీ



బాంబు బెదిరింపు కారణంగా ఉత్తర ఫ్రాన్స్‌లోని లిల్లే విమానాశ్రయాన్ని ఖాళీ చేయిస్తున్నారు. ఈ సమాచారం బుధవారం విమానాశ్రయ అధికారిక సోషల్ మీడియా ద్వారా అందించబడింది. బెర్లిన్లోని ఒక ప్రార్థనా మందిరంపై బాంబు దాడి జరిగిన రోజున ఈ ముప్పు వచ్చింది.

భద్రతా హెచ్చరికల కారణంగా టౌలౌస్, నైస్, నాంటెస్, బ్యూవైస్ మరియు లియోన్ విమానాశ్రయాలను కూడా బుధవారం మూసివేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇది మాత్రమే కాదు, మంగళవారం, ఫ్రాన్స్లోని ప్రధాన పర్యాటక ఆకర్షణలలో ఒకటైన వెర్సైల్స్ ప్యాలెస్ భద్రతా కారణాల దృష్ట్యా నాలుగు రోజులలో రెండవసారి కొన్ని గంటలపాటు మూసివేయబడింది.

## ఇజ్రాయెల్ చేరుకున్న జో బైడెన్



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఉన్నట్టుండి ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు భీకర దాడులకు దిగడం, వందలాది మంది ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోయడం తెలిసిందే. అనంతరం గాజాపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఉత్తరగాజాలో 10 లక్షల మందిని ఖాళీ చేయాలని ఆదేశించింది. అనంతరం ఉత్తరాగాజలో హమాస్ మిలిటెంట్లు లక్ష్యంగా దాడులను పెంచింది.

అమెరికా అధ్యక్షుడి కీలక పర్యటన ముందు.. గాజాలోని ఓ హాస్పిటల్ పై క్షిపణి దాడి జరగడం, 500 మంది మరణించడం గమనార్హం. దీంతో బైడెన్ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. దీనికి ఇజ్రాయెల్ కారణమని హమాస్, హమాస్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్టు ఇజ్రాయెల్ ప్రకటించాయి. హమాస్ మిలిటెంట్ల దాడులను ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ కు సంఘీభావంగా బైడెన్ ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చారు. జోర్డాన్ లోనూ బైడెన్ పర్యటించాల్సి ఉండగా, దాన్ని రద్దు చేసుకున్నారు. టెల్ అవీవ్ చేరుకున్న అమెరికా అధ్యక్షుడికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆహ్వానం పలికారు.

### బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దు

జో బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దైంది. హమాస్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు మద్దతు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు ఇవాళ యుద్ధ భూమిలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ పర్యటన తర్వాత బైడెన్ జోర్డాన్ వెళ్లాల్సి ఉంది. అయితే, నిన్న గాజా ఆసుపత్రిపై దాడి ఘటనతో అనూహ్యంగా బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దైంది.

## ఇజ్రాయెల్ పర్యటనకు బ్రిటన్ ప్రధాని రిషి సునాక్..!



బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే ఆయన ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లనున్నట్లు స్కై న్యూస్ కథనం వెల్లడించింది. అయితే ఈ విషయాన్ని అధికారిక వర్గాలు ధృవీకరించలేదు. కాగా, గత వారం ఇజ్రాయెల్కు మద్దతు ప్రకటించేందుకు బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీ ఆ దేశంలో పర్యటించిన విషయం తెలిసిందే.

హమాస్ మిలిటెంట్లతో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ ఇవాళ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించనున్నారు. బుధవారం అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లనున్నారని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రకటించింది. హమాస్ తీవ్రవాద దాడిని ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్కు తన బలమైన మద్దతును ప్రదర్శించడమే ఆ దేశంలో బైడెన్ పర్యటన ప్రధాన ఉద్దేశమని వైట్ హౌస్ తన ప్రకటనలో పేర్కొంది. యుద్ధం నేపథ్యంలో తర్వాత చేపట్టాల్సిన చర్యలపైనా ఇజ్రాయెల్తో చర్చించనున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఈ యుద్ధంతో రెండు దేశాల్లో మరణాల సంఖ్యం అంతకంతకూ పెరుగుతోంది. హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్ వైపు 1,300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక ఇజ్రాయెల్ దాడులతో గాజాలో మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకూ అక్కడ 3000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. సుమారు 10 లక్షల మందికిపైగా ప్రజలు గాజాను వీడారు.

## పాలస్తీనా కోసం రూ.2.5 కోట్ల విరాళం



**- నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్**

నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ పాలస్తీయన్ల కోసం రూ.2.5 కోట్లను విరాళంగా అందించారు. గాజాలోని అల్-అహ్లీ ఆస్పత్రిపై జరిగిన బాంబు దాడిని చూసి నేను భయపడిపో యానని, దీన్ని ఖండిస్తున్నానని ఆమె ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఇజ్రాయిల్-పాలస్తీనా శాంతి కోసం నా గొంతును జోడిస్తున్నానని, సామూహిక శిక్ష పరిష్కారం కాదని, గాజాలో ఉన్న జనాభాలో సగం మంది 18 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారే, వారు తమ మిగిలిన జీవితాన్ని బాంబుదాడుల మధ్య జీవించకూడదని మలాలా అన్నారు. ఈ సంక్షోభ సమయంలో పాలస్తీనా ప్రజల కోసం సాయం చేసే మూడు స్వచ్ఛంద సంస్థలకు తాను రూ. 2.5 కోట్లు విరాళంగా ఇస్తానని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తక్షణ కాల్పుల విరమణకు, శాశ్వత శాంతి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


iTDP
అభివృద్ధి చేయడమే
చంద్రబాబు చేసిన
నేరమా..?
లక్షల కోట్ల పెట్టుబడులు
రప్పించడం, కంపెనీలు పెట్టించడమే
పాపమా..?
నవ్యాంధ్ర కోసం నిరంతరం శ్రమించిన ఫలితమా..?
అవినీతిని ప్రశ్నించినందుకా..
ఈ కారాగారవాసం ?